RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:21 THURSDAY,JUNE 18,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :21 గురువారం, జూన్ 18, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## హైదరాబాద్ డెంటల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

- 12 మంది విద్యార్థులపై కేసు
- హైదరాబాద్ డెంటల్ కాలేజీలో జూనియర్లపై ర్యాగింగ్
- 12 మంది సీనియర్ విద్యార్థులపై కేసు నమోదు
- ఆరుగురు విద్యార్థులను ఆరు నెలల పాటు సస్పెండ్ చేసిన కాలేజీ
- ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ప్రిన్సిపల్ హెచ్చరిక


**తెలంగాణ పత్రిక :** హైదరాబాద్‌లోని ప్రభుత్వ డెంటల్ కళాశాలలో ర్యాగింగ్ కలకలం రేపింది. తమ జూనియర్ విద్యార్థులను వేధించారనే ఆరోపణలపై 12 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనతో నగరంలోని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ భూతం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రభుత్వ డెంటల్ కాలేజీ విద్యార్థులు ప్రస్తుతం బస చేస్తున్న మిగతా2లో

# విద్యతోనే జీవితాల్లో మార్పు..

## ప్రభుత్వ పాఠశాలలను చిన్నచూపు చూడొద్దు: రేవంత్ రెడ్డి

- ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించిన సీఎం
- విద్యారంగానికి రూ.27 వేల కోట్ల వ్యయం చేస్తున్నట్లు వెల్లడి
- త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీ
- కులవివక్ష నిర్మూలన లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
- ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామన్న సీఎం






**తెలంగాణ పత్రిక :** తెలంగాణ భవిష్యత్ పునర్నిర్మాణం అద్దాల మేడల్లో కాదని.. తరగతి గదుల్లోనే ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై పెట్టేది ఖర్చు కాదని, రాష్ట్ర భవిష్యత్తు కోసం పెట్టే పెట్టుబడని తెలిపారు. విద్య ఒక్కటే జీవితాలను సమూలంగా మార్చగలదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కూడా భవిష్యత్తులో ప్రధాని, ముఖ్యమంత్రి, ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజినీర్లు, మిగతా2లో

## తెలంగాణలో మేలుజాతి వంగడాల సాగుకు ప్రోత్సాహం కల్పిస్తాం




2

రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

# పోలవరం ముంపుపై కేంద్రం కీలక లేఖ..

## కాగితాలపై కాదు క్షేత్రస్థాయిలో చూపించాలన్న హరీశ్ రావు



2


- తెలంగాణ పరిధిలో ముంపు ప్రాంతాలను ఆదుకుంటామన్న పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ
- పీపీఏ రక్షణ హామీ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్న హరీశ్ రావు
- ఇచ్చిన హామీ ఫైళ్లకే పరిమితం కాకుండా చూడాలని విన్నపం

## నియోజకవర్గం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి

కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మౌలిక వసతులు

గోపాల్ దీన్నే గ్రామంలో నూతన సబ్ స్టేషన్ ను ప్రారంభం





**తెలంగాణ పత్రిక :** కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం శ్రీకారం చుట్టారు.వీపనగండ్ల మండలం గోపాలదిన్నె గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించా రు. ఈ సందర్భంగా గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని టెంకాయ కొట్టి మంత్రి ప్రారంభించారు.సబ్ స్టేషన్ నిర్మాణంతో గోపాల్ దీన్నే, రంగవరం గ్రామాల ప్రజలకు విద్యుత్ ఇబ్బంద్దులు ఉండవని మంత్రి మిగతా2లో

## మున్నూరు కాపు ట్రస్ట్ భవనానికి ఐదు కోట్లు ప్రకటించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**తెలంగాణ పత్రిక :**తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమరావు పటేల్ అధ్యక్షతన బుధవారం రవీంద్ర భారతిలో., మున్నూరు కాపు ముద్దు బిడ్డలకు సన్మాన మహోత్సవ సభ ఘనంగా జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యుడు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు గా వి హనుమంతరావు, మున్నూరు కార్పొరేషన్ కార్పొరేషన్ చైర్మన్ గా బొమ్మ శ్రీరామ్ వెంకన్న , వైస్ చైర్మన్ గా అల్లం భాస్కర్ లు ప్రభుత్వం చైన్ మిగతా12లో

- ప్రభుత్వాలు ఏవైనా బీసీల హక్కుల కోసం పోరాటం ఆపొద్దు..
- పార్టీలకతీతంగా బీసీ కులాలు ఐక్యతను ప్రదర్శించాలి..
- బీసీ కులాల ఆత్మగౌరవ భవనాల కోసం గత ప్రభుత్వం భూములను కేటాయించడం అభినందనీయం..
- చరిత్రను మర్చిపోతే వర్తమానాన్ని కొనసాగించలేం భవిష్యత్తును నిర్మించలేం..
- గత ప్రభుత్వం భూములను కేటాయిస్తే.. ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి మా ప్రభుత్వం నిధులను కేటాయించాలని నిర్ణయించింది
- మున్నూరు కాపు ట్రస్ట్ భవనానికి మొదటి దశ లో ఐదు కోట్లు మంజూరు చేస్తున్నాం
- మున్నూరు కాపుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదనీ ప్రకటన



# సోలార్ ప్లాంట్ పెట్టండి, లాభాలు ఆర్జించండి

- నాబార్డు ద్వారా రుణం పొందండి
- సహకార సంఘాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు

**తెలంగాణ పత్రిక**

సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున లాభాలు ఆర్జించే మిగతా2లో

## ఇందిరమ్మ ఇళ్లు రెండో విడతలో వారికే

# తొలి ప్రాధాన్యం

**తెలంగాణ పత్రిక :** ఇందిరమ్మ ఇళ్లు రెండో విడతలో గుడిసె వాసులకే తొలి ప్రాధాన్యం ఇస్తామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 2లో




## ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో...




2

ACB కి చిక్కిన సుంకరి నరహరిరావుకు మెజిస్ట్రేట్ 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.



## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్‌ను పరామర్శించిన పవన్
- హనుమకొండ పర్యటనకు సహకరించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
- తెలంగాణ పోలీసు శాఖకు, అధికారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన పవన్

## తెలంగాణలో ఆగని వడగాల్పులు

- తెలంగాణలో జూన్ 20 వరకు కొనసాగనున్న పొడి వాతావరణం
- ఉత్తర, తూర్పు జిల్లాలకు మూడు రోజుల పాటు వడగాల్పుల హెచ్చరిక
- సూర్యాపేట జిల్లా మోతేలో 43.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు

2

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# విద్యతోనే జీవితాల్లో మార్పు.. ప్రభుత్వ పాఠశాలలను చిన్నచూపు చూడొద్దు

-మొదటిపేజీ తరువాయి: ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కూడా భవిష్యత్తులో ప్రధాని, ముఖ్యమంత్రి, ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, ప్రజాప్రతినిధులు కావచ్చని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవడాన్ని ఎవరూ చిన్నతనంగా భావించవద్దని సూచించారు.,రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను బుధవారం ప్రారంభించిన సీఎం అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పాఠశాల రాష్ట్రం మొత్తానికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.27 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచస్థాయి విద్యా సంస్థల వరకు పరిశీలించి విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి సమగ్ర నివేదిక అందించారని చెప్పారు. దాని ఆధారంగానే తెలంగాణ పబ్లిక్ స్కూల్ల ఆలోచనకు రూపం ఇచ్చామని వివరించారు. నాణ్యమైన విద్య అందరికీ చేరాలన్న లక్ష్యంతో ఆరుట్ల గ్రామాన్ని ఎంచుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ పాఠశాలలో ప్రవేశాల కోసం భారీ స్పందన రావడం సంతోషకరమని సీఎం పేర్కొన్నారు. 'నో అడ్మిషన్స్' బోర్డు పెట్టాల్సిన పరిస్థితి రావడం ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని అన్నారు. పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. నిజాం పాలన, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి వంటి మహనీయుల స్ఫూర్తి ఉన్న నేలపై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. వారి పోరాట స్ఫూర్తి ఇక్కడి విద్యార్థుల్లోనూ కనిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన సొంత నియోజకవర్గంలో ఈ పాఠశాలను ప్రారంభించే అవకాశం ఉన్నప్పటికీ, ఆరుట్లను ఎంచుకోవడం వెనుక ఇదే కారణమని చెప్పారు. విద్యతో పాటు నైపుణ్యాలు కూడా అవసరమని సీఎం పేర్కొన్నారు. కేవలం చదువు మాత్రమే సరిపోదని, విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలు పెరగాలని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. అక్కడ శిక్షణ పొందిన యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని వెల్లడించారు. క్రీడల రంగంలోనూ తెలంగాణ మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆరుట్ల విద్యార్థులు ఫుట్‌బాల్ అద్భుతంగా ఆడారని ప్రశంసించారు. క్రీడల్లో వెనుకబాటుతనాన్ని అధిగమించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువచ్చి యువ క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపాలని ప్రయత్నించినట్లు తెలిపారు. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. సమాజంలో కులవివక్షను తగ్గించే దిశగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను తీసుకొస్తున్నామని సీఎం చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారానే గ్రామీణ ప్రాంతాల్లోని మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలని సంకల్పించామని పేర్కొన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ వసతులు, నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. తరగతి గదులు, వసతి సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

# తెలంగాణలో మేలుజాతి వంగడాల సాగుకు ప్రోత్సాహం కల్పిస్తాం

రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. లాభదాయక వ్యవసాయం వైపు తెలంగాణ అడుగులు వేయాలని సూచించారు. పేదలు సన్నబియ్యం తినాలని.. రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. సచివాలయంలో భట్టివిక్రమార్క అధ్యక్షతన బుధవారం కేబినెట్ సబ్ కమిటీ సమావేశం అయింది. ఈ భేటీకి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు, నిల్వ సదుపాయాలపై ఈ సమీక్షలో చర్చించామని తెలిపారు.

**ఆ పంటలకు ప్రాధాన్యం ఇస్తాం..**

నాణ్యమైన వరి రకాల సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. దీూ 5204, తెలంగాణ సోనామసూరి, ఖచీవీ-1638, జై శ్రీరామ్, ఎమీ రకాలపై ఫోకస్ పెట్టామని వివరించారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ ఉన్న పంటలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పుకొచ్చారు. బాయిల్డ్ రైస్ కొనుగోళ్లు నిలిపివేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విధానాలతో తెలంగాణ రైతాంగం నష్టపోతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. గ్రామగ్రామాన రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని రైతు కమిషన్ తెలిపింది. మేలుజాతి వంగడాలతో రైతుల ఆదాయం పెరుగుతుందని వ్యవసాయ కమిషన్ సూచించింది. రాబోయే సీజన్లలో నాణ్యమైన వరి రకాల సాగు విస్తరణ లక్ష్యమని పేర్కొంది. ఎఫ్‌సీఐ కొనుగోళ్లు తగ్గించడంతో రైతులకు ఇబ్బందిగా మారిందని వ్యవసాయ కమిషన్ అభిప్రాయపడింది.

# నియోజకవర్గం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి

-మొదటిపేజీ తరువాయి: సబ్ స్టేషన్ నిర్మాణంతో గోపాల్ దిన్నే, రంగవరం గ్రామాల ప్రజలకు విద్యుత్ ఇబ్బంద్దులు ఉండవని మంత్రి గారు అన్నారు. అనంతరం ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. వీపనగండ్లలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో అదనపు మౌలిక వసతుల నిర్మాణ పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు.అనంతరం విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.భోజన నాణ్యతపై మంత్రి ఆరా తీశారు. ఏ సమస్య ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థినులకు సూచించారు.ప్రజాప్రభుత్వంలో సర్కారీ బడుల్లో విద్యా ప్రమాణాలు పెరిగాయని, తల్లిదండ్రులు విద్యార్థిని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో..

# ACB కి చిక్కిన సుంకరి నరహరిరావుకు మెజిస్ట్రేట్ 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

-మొదటిపేజీ తరువాయి:

దీంతో ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ నరహరిరావును చంచలగూడ జైలుకు తరలించారు. హైదరాబాద్ పాతబస్తీలోని ఒక సాధారణ నివాసంలో ఉంటున్న..రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్, భూమి రికార్డుల విభాగంలో... మల్టీజోన్-2 ఉపసంచాలకుడుగా బాధ్యతలు నిర్వహిస్తున్న నరహరిరావు ఇంట్లో నిన్న..ాాజదీ జరిపిన సోదాల్లో అధికారులు దిగ్భ్రాంతికి గురయ్యారు. అతని బెడ్రూమ్ లోని బీరువా, దానిపై ఉన్న కప్బోర్డులను తెరిచిన ఏసీబీ అధికారులు షాక్ కి గురయ్యారు. అందులో గుట్టలు గుట్టలుగా... 500 నోట్ల కట్టలు పేర్చి ఉన్నాయి. ఇళ్లంతా వెతికిన అధికారులకి ప్రతి మూలనా నోట్ల కట్టలే దర్శనమిచ్చాయి. వెంటనే కౌంటింగ్ మిషన్లను రప్పించి, అర్ధరాత్రి వరకు లెక్కించగా నగదు రూపంలోనే ఏకంగా కోటి 54 లక్షలు ఉన్నట్లు తేల్చారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉండటంతో నరహరిరావు అరెస్టు చేశారు. మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుచగా 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దీంతో చంచల్ గూడ జైలుకు తరలించారు.

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

-మొదటిపేజీ తరువాయి: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమానిని పరామర్శించేందుకు ఆయన ఈరోజు వరంగల్ జిల్లా హనుమకొండకు వెళ్లారు. పర్యటన ముగిసిన అనంతరం, తనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ చేశారు.

**నిరంజన్ ఆకాంక్షను నెరవేర్చిన పవన్**

కొన్ని రోజుల క్రితం హనుమకొండకు చెందిన నిరంజన్ అనే యువకుడు, తాను ఓ అరుదైన వ్యాధితో పోరాడుతున్నానని, తన అభిమాన నటుడు పవన్ కల్యాణ్‌ను కలవడమే తన కోరిక అని పేర్కొంటూ ఓ వీడియో విడుదల చేశాడు. ఆ వీడియో పవన్ దృష్టికి చేరింది. దీంతో వెంటనే స్పందించిన ఆయన, అభిమాని ఆకాంక్షను నెరవేర్చాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే ఈరోజు నేరుగా హనుమకొండలోని నిరంజన్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ నిరంజన్ ప్రదర్శిస్తున్న ధైర్యం, ఆత్మవిశ్వాసం తనను ఎంతగానో కదిలించిందని పవన్ పేర్కొన్నారు. "అరుదైన వ్యాధితో చేస్తున్న పోరాటంలో నిరంజన్ అసాధారణ ధైర్యం, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న తీరు ఎంతో స్ఫూర్తిదాయకం. అతని మనోధైర్యం ప్రశంసనీయం. నిరంజన్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని ప్రార్థించాను. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు అతనికి ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను" అని పవన్ తన పోస్టులో వివరించారు.

**తెలంగాణ ప్రభుత్వానికి, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు**

ఈ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి, తనకు పూర్తి సహకారం అందించిన తెలంగాణ ప్రభుత్వానికి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "నా వరంగల్, హనుమకొండ పర్యటనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసు శాఖలోని ఉన్నతాధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో తెలంగాణ ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారి అభిమానం తనకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తుందని, వారి మమకారాన్ని జీవితాంతం తన హృదయంలో నిలుపుకొంటానని పవన్ భావోద్వేగంగా రాశారు. చివరగా "ప్రియమైన నిరంజన్.. నీ ధైర్యం నీ కష్టాలకంటే గొప్పది. త్వరలో నిన్ను సంపూర్ణ ఆరోగ్యంతో, చిరునవ్వుతో చూడాలని కోరుకుంటున్నాను" అంటూ అభిమానికి భరోసా ఇచ్చారు.

# తెలంగాణలో ఆగని వడగాల్పులు..

-మొదటిపేజీ తరువాయి: తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ, ఎండల తీవ్రత నుంచి ప్రజలకు ఇప్పుడిప్పుడే ఉపశమనం లభించే సూచనలు కనిపించడం లేదు. జూన్ 20వ తేదీ వరకు రాష్ట్రంలోని మెజారిటీ ప్రాంతాల్లో పొడి వాతావరణమే నెలకొంటుందని, రానున్న మూడు రోజుల పాటు ఉత్తర, తూర్పు జిల్లాల్లో వడగాల్పుల వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. భారత వాతావరణ శాఖ ఐఎండీ విడుదల చేసిన తాజా నివేదికల ఆధారంగా ఈ హెచ్చరికలు జారీ అయ్యాయి. బుధవారం ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వడగాల్పులు నమోదయ్యాయి. ఈ క్రమంలో జూన్ 17, 18, 19 తేదీల్లో ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. గడిచిన 24 గంటల్లో సూర్యాపేట జిల్లా మోతేలో అత్యధికంగా 43.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, ఖమ్మం జిల్లా ఏడుపాలెంలో 43.5 డిగ్రీలు, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్‌లో 43.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు హైదరాబాద్, భద్రాచలం మీదుగా ప్రయాణిస్తున్నాయి. రానున్న 4-5 రోజుల్లో ఇవి రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించడానికి సానుకూల పరిస్థితులు ఉన్నాయని అధికారులు తెలిపారు.

# పోలవరం ముంపుపై కేంద్రం కీలక లేఖ..

-మొదటిపేజీ తరువాయి: తెలంగాణ సరిహద్దు గ్రామాలను భయపెడుతున్న పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ (వెనక్కి తన్నే నీరు) ముంపు సమస్యపై ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ప్రతినిధి బృందం సమర్పించిన వినతిపత్రంపై కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 'పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ' సానుకూలంగా స్పందిస్తూ రాతపూర్వక హామీ ఇచ్చింది. ఈ లేఖకు సంబంధించిన వివరాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఎక్స్ వేదికగా పంచుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం కారణంగా తెలంగాణ పరిధిలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను రెండు విధాలుగా ఆదుకుంటామని అథారిటీ స్పష్టం చేసింది. ఒకటి.. తగిన ఇంజనీరింగ్ పనుల ద్వారా ఆయా గ్రామాలకు ముంపు ముప్పు లేకుండా రక్షించడం. రెండు.. అది సాధ్యం కాకపోతే పునరావాస-పునర్నిర్మాణ చట్టం కింద ఆ భూములను సేకరించి రైతులకు పక్కా నష్టపరిహారం అందించడం. 2025 ఏప్రిల్ 8న జరిగిన అంతర్రాష్ట్ర సమావేశ నిర్ణయాలకు తాము కట్టుబడి ఉన్నామని పీపీఏ తెలిపింది. గోదావరి బేసిన్ పరిధిలోని తెలంగాణ ప్రజల జీవనోపాధిని, గిరిజనుల వ్యవసాయ భూములను కాపాడటానికి శాస్త్రీయ అంచనాలు, సమగ్ర వరద నివారణ చర్యలు తీసుకుంటామని లేఖలో పునరుద్ఘాటించింది. తెలంగాణ ప్రజల ప్రాణాలకు, ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం ముంపు ఆందోళనలను అధికారికంగా గుర్తించి, రక్షణకు హామీ ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నా మని హరీశ్ రావు తెలిపారు. అయితే, ఈ హామీలు కేవలం ఆఫీసు ఫైళ్లకే పరిమితం కాకుండా గ్రౌండ్ లెవెల్‌లో సకాలంలో అమలు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సరిహద్దు ప్రజల భద్రత, రైతుల ఉపాధి విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. కేంద్రం, పీపీఏ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు కలిసి సమన్వయంతో వ్యవహరి ంచి, ప్రభావితమయ్యే ప్రతి కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ డెంటల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం..

-మొదటిపేజీ తరువాయి: ప్రభుత్వ డెంటల్ కాలేజీ విద్యార్థులు ప్రస్తుతం బస చేస్తున్న ఉస్మానియా మెడికల్ కాలేజీ హాస్టల్ ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మొదటి సంవత్సరం బీడీఎస్ విద్యార్థులను సీనియర్లు శారీరకంగా, మానసికంగా వేధించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజీవ్ సింగ్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుల్తాన్ బజార్ పోలీసులు 12 మంది విద్యార్థులపై తెలంగాణ ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన కాలేజీ యాజమాన్యం తక్షణ క్రమశిక్షణా చర్యలు చేపట్టింది. విచారణ పెండింగ్‌లో ఉండగానే, ఆరుగురు ఫైనల్ ఇయర్ విద్యార్థులను ఆరు నెలల పాటు సస్పెండ్ చేసింది. ఈ ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో మరింత మంది విద్యార్థుల ప్రమేయం ఉందా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని, కాలేజీ నుంచి శాశ్వతంగా బహిష్కరించడంతో పాటు చట్టపరమైన శిక్షలు తప్పవని ప్రిన్సిపల్ హెచ్చరించారు. జూనియర్ విద్యార్థులు భయపడకుండా చదువుపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాంటీ-ర్యాగింగ్ కమిటీని మరింత బలోపేతం చేసినట్లు అధికారులు తెలిపారు. ర్యాగింగ్ చట్టం ప్రకారం దోషులుగా తేలితే విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందని, వారి సర్టిఫికెట్లపై కూడా ఆ ముద్ర పడుతుందని నిపుణులు గుర్తుచేస్తున్నారు.

# సోలార్ ప్లాంట్ పెట్టండి,లాభాలు ఆర్జించండి

-మొదటిపేజీ తరువాయి: సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున లాభాలు ఆర్జించే అవకాశం ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. 1 మెగావాట్ సామర్థ్యంతో ఏర్పాటు చేసే ఒక్కో సోలార్ ప్లాంట్ ద్వారా ఏటా రూ.50 లక్షల ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునేందుకు నాబార్డు ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు. సక్రమంగా ఈఎంఐ చెల్లించే సహకార సంఘాలకు 1 శాతం వడ్డీకే రుణాలు లభిస్తాయన్నారు. బుధవారం చొప్పదండి పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ తొలుత జన ఔషధి కేంద్రాన్ని సందర్శించారు. జన ఔషధి కేంద్రానికి వస్తున్న ఆదరణపై ఆరా తీశారు. అతి తక్కువ ఖర్చుతో జన ఔషధిలో మందులు అందుబాటులో ఉన్నాయని, వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటును ప్రోత్సహిస్తోంది. ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన వ్యయంలో 80 శాతానికిపైగా నాబార్డు రుణ సౌకర్యం కల్పిస్తోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో తొలిసారి చొప్పదండి లోనే సోలార్ ప్లాంట్ ఏర్పాటు కావడం అభినందనీయం. ఈ ప్లాంట్ ధ్వారా 1 మెగావాట్ కరెంట్ ను ఉత్పత్తి చేయవచ్చు. ఒక్కో యూనిట్ ను 3 రూపాయల చొప్పున విద్యుత్ డిస్కంలు కొనుగోలు చేస్తాయి.వాస్తవానికి 1 మెగావాట్ ఉత్పత్తి కలిగిన సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అయ్యే మొత్తం ఖర్చు 3 కోట్ల 80 లక్షల రూపాయలు. సహకార సంఘం 40 లక్షలు వెచ్చించాలి. మిగిలిన 3 కోట్ల 40 లక్షల రూపాయలను నాబార్డ్ సంస్థ రుణం రూపంలో ఇస్తోంది. వడ్డీ 4 శాతం. ఒకవేళ సక్రమంగా ఈఎంఐ చెల్లిస్తే 3 శాతం వడ్డీని తిరిగి చెల్లిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు రెండో విడతలో వారికే తొలి ప్రాధాన్యం


-మొదటిపేజీ తరువాయి: ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేయని గుడిసె వాసులకు మరో అవకాశం ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. రెండో విడతలో 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని వివరించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 వేల ఇళ్లు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 500 ఇళ్లు నిర్మిస్తామని.. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 50 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.ప్రమాదకర ఇంటి పైకప్పుల మార్పునకు రూ. 2 లక్షల వరకు సాయం అందిస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. అసంపూర్తిగా వదిలిన ఇళ్లను కూడా ఈ పథకంలో ప్రభుత్వం చేర్చనుందన్నారు. లబ్ధిదారుడే ఇంటి నిర్మాణదారడని తెలిపారు. బీఎల్‌సీ విధానంలో నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. పట్టణాల్లో అవసరమైతే జీం1 నిర్మాణాలకు అనుమతి ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వివరించారు.

# గొర్రెల మృతి ఘటన బాధిత కుటుంబానికి

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆర్థిక సాయం అందజేత

కామారెడ్డి ,జూన్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇటీవల కామారెడ్డి జిల్లా ఇంగనూరు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన కాందూరి సాయిలు కి చెందిన 140 గొర్రెలు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనను గ్రామ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. ఈరోజు బస్వాపూర్ గ్రామాన్ని సందర్శించిన షబ్బీర్ అలీ బాధితుడు కాందూరి సాయిలు గారిని పరామర్శించి50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని



అందజేశారు. అనంతరం కామారెడ్డి జిల్లా కలెక్టర్ గారితో ఫోన్‌లో మాట్లాడి, బాధిత రైతుకు తగిన నష్టపరిహారం ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మిగిలిన గొర్రెలకు వెంటనే వైద్య సేవలు అందించాలని వెటర్నరీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , బస్వాపూర్ సర్పంచ్ తుడుం పద్మ , భిక్నూర్ సర్పంచ్ రేఖ , గుర్జకుంట సర్పంచ్ సంతోష్ రెడ్డి గారు, భిక్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి , సీనియర్ నాయకులు బాగారెడ్డి , సిద్దారములు , జీవన్ , ఎంఆర్ఓ, వెటర్నరీ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా యాప్ ను రద్దు చేయాలి

-రైతు సంఘం డిమాండ్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 17

సుజాతనగర్ మండల రైతు సంఘం ఆధ్వర్యంలో యూరియా యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కి రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి బచ్చలకూర శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ ను రద్దు చేయాలని ఆన్లైన్ తో సంబంధం లేకుండా యూరియా అందించాలని నాణ్యమైన విత్తనాలు ఎరువులు సకాలంలో రైతులకు అందించాలని మార్కెట్లో నకిలీ విత్తనాలు ఎరువులు రాకుండా అరికట్టాలని రైతులకు సరిపడా విత్తనాలు ఎరువులు అందుబాటులో



ఉంచాలని యూరియా కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని భూమి ఉండి పాస్ పుస్తకం రాని రైతులు అనేకమంది యూరియా కొరకు ఇబ్బంది పడుతున్నారు భూమిని నమ్ముకొని సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందించాలని పాస్ పుస్తకం తో సంబంధం లేకుండా యూరియా సరఫరా చేయాలని ఖరీఫ్ సీజన్ రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని మొక్కజొన్న బకాయిలు రైతు ఖాతాలో వెంటనే జమ చేయాలని సాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా పంట కాలవలను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని బుధవారం సుజాతనగర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు నల్ల గోపు పుల్లయ్య రైతు సంఘం మండల కమిటీ సభ్యుడు మేకల శంకర్ సభ్యుడు కోలాహలం శ్రీధర్ రాజు కట్రాల తిరుపతిరావు తదితర రైతులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు

- జగిత్యాల అభివృద్ధిపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి
- కేంద్ర విద్యాలయ స్థలం కేటాయింపును అడ్డుకుంటున్నది ఎవరు..?
- చిల్లర రాజకీయాలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి
- జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 17

బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భోగ శ్రావణి జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అధికారిక కార్యక్రమంలో కనీస మర్యాదలను పాటించకుండా ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను విస్మరించడం బాధాకరమని అన్నారు. సభా మర్యాదల గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యేకు ఉందా అని ప్రశ్నించారు. కార్యక్రమాల్లో పెయిడ్ బ్యాచ్‌లతో పార్టీ నినాదాలు చేయించడం, కావాలనే రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరించడం కాంగ్రెస్ నాయకులకే అలవాటైందని విమర్శించారు. గత పాలకులు హుందాతనంతో వ్యవహరించారని, వారిని చూసైనా ప్రస్తుత ప్రజాప్రతినిధులు నేర్చుకోవాలని సూచించారు. తాను మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న సమయంలో మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా కార్యక్రమాన్ని ముగించిన



విషయాన్ని గుర్తు చేశారు.కోరుట్ల పట్టణం అభివృద్ధి, జగిత్యాల పట్టణం అభివృద్ధి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా అధికార పార్టీలో ఉన్న సమయంలో సెంట్రల్ డివైడర్లను రాళ్లతో కాకుండా కాంక్రీట్‌తో నిర్మించాలని అధికారులకు లేఖ రాసింది మీరే కాదా అని ప్రశ్నించారు. గతంలో ఎంపీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తానని చెప్పి కేంద్ర మంత్రులను కూడా కలిపించారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఎమ్మెల్యే స్వార్థ రాజకీయాల కారణంగానే కేంద్ర విద్యాలయానికి వాలంటరీ స్థలాన్ని కేటాయించకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. వాలంటరీ స్థలంలో జరుగుతున్న అక్రమ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అమృత్ 2.0 పథకం కింద రాయికల్‌కు రూ.15 కోట్లు, జగిత్యాలకు 38.60 కోట్లు మంజూరైనా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. శంకుస్థాపన చేసి సంవత్సరం గడిచినా పనులు ముందుకు సాగకపోవడం దురదృష్టకరమన్నారు.యావర్ రోడ్ విస్తరణ విషయంలో ఎమ్మెల్యే, చైర్మన్, కౌన్సిలర్లు కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. రోడ్డును 100 అడుగులకు విస్తరించేందుకు గెజిట్ ఇప్పటికే విడుదలైందని, కొలతలు పూర్తయ్యి సంబంధిత ఏజెన్సీకి చెల్లింపులు కూడా జరిగాయని తెలిపారు. అయినప్పటికీ కొత్తగా కొలతల పేరుతో డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు.అవసరమైతే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకుంటానని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుని ప్రజల మధ్య తిరగాలని, చిల్లర రాజకీయాలు మానుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే రాజకీయ బాగోతాలను ఒక్కొక్కటిగా ప్రజల ముందుకు తీసుకొస్తామని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, జిల్లా కోశాధికారి సుంకేట దశరథరెడ్డి, సిరిపురపు శ్రీనివాస్, గట్టుపల్లి జ్ఞానేశ్వర్, దూరిశెట్టి మమత, ఓడ్నాల రమేష్, గుండేటి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పిల్లలకు ఉచితంగా యూనిఫాం పంపిణి

-పాల్గొన్న 35 వ డివిజన్ కార్పొరేటర్

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 17 ( తెలంగాణ పత్రిక )

అంబేద్కర్ నగర్ లోని 35 డివిజన్ లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో ఉన్న స్కూల్ పిల్లలకు ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్స్ ని స్థానిక ముఖ్య అతిధిగా విచ్చేసిన జంగం పల్లి రమాదేవి శ్రీనివాస్ దంపతులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. అంగన్వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా బలోపేతం చేసేందుకు నర్సరీ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు - ఇక్కడ హాజరయ్యే 6 సంవత్సరాలలోపు పిల్లలకు ఏకరూపు దుస్తులు. ప్రభుత్వం పంపిణిచేస్తున్నదనితెలిపారు సాధారణంగా పాఠశాలలో ఏకరూపు దుస్తులు ధరించడం ద్వారా నే పిల్లలో సమానత్వ భావన కలుగుతుందని ఇదే విధానాన్ని ఇకపై అంగన్వాడీ కేంద్రాలలోనూ అమలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకాసారత్తు చేసిందని. ప్రభుత్వ పాఠశాలల తరహాలోనే పూర్వప్రాథమిక విద్యనభ్యసించే అంగన్?వాడీ పిల్లలకు దుస్తులు అందించి విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావటానికి ఏర్పాట్లు అంగన్?వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. ఈ నేపథ్యం





లో నర్సరీ పాఠశాలలకు దీటుగా వీటిని తీర్చిదిద్దటానికి చర్యలు చేపట్టింది,ఏకరూప దుస్తులు ధరించడం ద్వారా పిల్లల్లో బాల్యం నుంచే క్రమశిక్షణ ఏర్పడి ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా అందరూ ఒకే దుస్తుల్లో కనిపించడం వల్ల పేద, ధనిక వ్యత్యాసాలు తొలగిపోయి సమానత్వం పెంపొందుతుంది. ఆకర్షణీయమైన దుస్తులు పిల్లలను అంగన్?వాడీ కేంద్రాలకు వచ్చేలా ప్రోత్సహిస్తూ హాజరు శాతం పెంచటానికి దోహదపడతాయి. ప్రభుత్వం ఏకరూప దుస్తులు ఉచితంగా అందించి తల్లిదండ్రులకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. దుస్తుల తయారీ బాధ్యతను మహిళాశక్తి సంఘాలకు అప్పగించి ఉపాధి, భరోసా కల్పిస్తుంది. అంగన్వాడీ కేంద్రాలకు హాజరయ్యే 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు ఈ దుస్తులను అందిస్తుంది. ప్రత్యేక రకాలను ఎంపిక చేసి డిజైన్లను రూపొందించింది. బాలురకు చొక్కా, నేక్కరు, బాలికలకు గౌను సాధారణంగా ఉండేలా యాష్?, ఎరుపు రంగులతో ఆకర్షణీయమైన కలయికలో దుస్తులను సిద్ధం చేసింది. ఒక్కో చిన్నారికి రెండు రంగులకు చెందిన రెండు జతలను అందజేస్తుంది.ఈ కార్యక్రమం లో ఐసీడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి అంగన్వాడీ టీచర్ వెంకటరమణ, పద్మ ఆయా భాగ్య లక్ష్మి పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన ధాన్యం డబ్బులు,బోనస్ వెంటనే ఖాతాల్లో వేయాలి

-ఉమ్మడి జిల్లాల రైతుకూలీ సంఘం అధ్యక్షులు ఫిరంగి రాజేశ్వర్ రావు

కామారెడ్డి,జూన్ 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



వరి, మొక్కజొన్న, మిర్చి వేసంగి పంట ధాన్యం డబ్బుల గూర్చి. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు నేటికి రైతుల ఖాతాలోకి జమ కాలేదు అని ఉమ్మడి జిల్లాల రైతు కూలీ సంఘం అధ్యక్షులు ఫిరంగి రాజేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంటకు, పెట్టుబడులు, విత్తనాల, వ్యవసాయ కూలీలకీ రైతులు డబ్బులు చెల్లించాల్సిఉంది. కౌలు రైతులు భూయజమానులకు చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించిన, నేటికీ పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలోకి జమచేయలేదు. “సన్నాల” బోనస్ పై రైతులు ఆందోళనలో ఉన్నా రు. కావున రైతుల ఖాతాలోకి తక్షణమే పంట కొనుగోలు, డబ్బులు జమ చేయవలసిందిగా రైతు కూలీ సంఘం డిమాండ్ చేస్తుంది. పంట రుణాలు (పాతవి) రద్దుచేసి నూతన రుణాలు మంజూరు చేయాలి ! అక్రమ కల్తీ విత్తనాలు, రసయానాలు, ఎరువులు విక్రయించే వారిని కఠినంగా శిక్షించాలి కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంను కేంద్రం మోది సర్కార్ రద్దుచేసుకోవా కౌలు రైతులకు అర్హులైన పేదలకు ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు వ్యవసాయనికి కేటాయించాలని కోరారు.

## భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులుకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

-ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు .పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్



కామారెడ్డి ,జూన్ 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంగళవారం గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు , నోటు పుస్తకాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ గైని శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులను పాఠ్య పుస్తకాలను నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుకు దోహదం చేసేలా జ్ఞానమైన విద్య బోధన అందిస్తున్నారన్నారు. ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నారని. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దానే రాజయ్య వార్డ్ మెంబర్ ముకుంద గారి సుధాకర్ రావు ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ ఉపాధ్యాయులు మాలతి. చింతాల లింగం. ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో యూరియా నిల్వలు పుష్కలం

-రైతులకు ఎలాంటి కొరత లేకుండా పకడ్బందీగా ఎరువుల సరఫరా
-రెండుమూడు రోజుల్లో యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూన్17 ( తెలంగాణ పత్రిక )



ప్రస్తుత వానాకాలం-2026 సీజన్‌కు సంబంధించి పెద్దపల్లి జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేటికి జిల్లాలో 18,750 మెట్రిక్ టన్నుల యూరియా, అ.వ 4,12,511 యూరియా బస్తాలు నిల్వలో ఉండి, యూరియా బుకింగ్ యాప్ ద్వారా పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రతి వారం రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్)తో పాటు ఇతర కంపెనీల నుంచి యూరియా నిల్వలు జిల్లాకు చేరుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువుల సరఫరాపై వ్యవసాయ శాఖ పకడ్బందీ ప్రణాళికతో పనిచేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం వల్ల పంటల విత్తనాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో ప్రస్తుతం యూరియా బుకింగ్ యాప్‌ను తాత్కాలికంగా నిలిపివేశామని, మరో రెండు లేదా మూడు రోజుల్లో యాప్‌ను తిరిగి ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.కావున పెద్దపల్లి జిల్లా రైతులు అందరూ యూరియా బస్తాల లభ్యతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు..

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి






జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 17

పట్టణంలోని 41 వార్డ్ కృష్ణ నగర్ లో వైశాలి మేక్ ఓవర్ స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని నిర్వహకులను సన్మానించిన అడువాల జ్యోతి లక్ష్మణ్.అలాగే మండలంలోని వెల్దుర్తి గ్రామంలో రజక సోదరుల కులదైవం అయిన మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేసిన అడువాల జ్యోతి లక్ష్మణ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్న అని తెలిపారు.

## బాలసదన్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

-అనాథలు, విడిచిపెట్టబడిన, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న బాలికలకు అవకాశం
-6 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలు ప్రవేశానికి అర్హులు
-జిల్లా సంక్షేమ అధికారి( ఇంచార్జ్) కాళిందిని

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 17 ( తెలంగాణ పత్రిక )

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లో శ్రీ రామ టాకీస్ సమీపంలో నిర్వహిస్తున్న బాలసదన్ (చిల్డ్రెన్ హోమ్ ఫర్ గర్ల్స్) లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ( ఇంచార్జ్) జిల్లా సంక్షేమ అధికారి కాళిందిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అనాథలు, విడిచిపెట్టబడిన వారు , క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న 6 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలు ప్రవేశానికి అర్హులని ఆయన పేర్కొన్నారు.అర్హత కలిగిన బాలికల తల్లిదండ్రులు, సంరక్షకులు, సంబంధిత అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 6300398362 ఫోన్ నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## అనారోగ్యంతో మరణించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన

-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 17

జిల్లా ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వరస్తూ అనారోగ్యంతో ఇటీవల మరణించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజ్ మహమూద్ కుటుంబానికి బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో చెక్కు రూపంలో 1,00,000/-(లక్ష రూపాయల) నగదును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.మరణించిన పోలీసుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.ప్రభుత్వం తరపున మరణించిన పోలీసు అధికారుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ ఏవో మంజ్యా నాయక్, పోలీస్ అధికారుల సంఘం సభ్యుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# డబ్బుల కోసం రాజకీయం చేసే వ్యక్తిత్వం నాది కాదు

-కేంద్రీయ విద్యాలయం పై ఎంపీ అరవింద్ వాలని రాజకీయం చేస్తున్నారు.
-జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 17

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీ అరవింద్ వారి అనుచరులు చేస్తున్న వాఖ్యల పై స్పందిస్తూ జగిత్యాల మేధావులు,ప్రజలకు కేంద్రీయ విద్యాలయం 5ఎకరాల స్థలం కేటాయింపుకు కలెక్టర్ సర్వే చేసి, డిప్యూటీ కమిషనర్ కేంద్రీయ విద్యాలయం సంఘటన్ కు 10 రోజుల క్రితం సంబంధిత పత్రాలు పంపించారు.అయినా కేంద్రీయ విద్యాలయంపై ఎంపీ అరవింద్ తీరు మారడం లేదు.కేంద్రీయ విద్యాలయం ఏర్పాటును కావాలని రాజకీయం చేస్తున్నారు. కరీంనగర్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి తో 2011 లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశారని,2017లో 7 ఎకరాల స్థలంలో ఎల్ఎండి కి మార్చారని గుర్తు చేశారు. కేంద్రం దేశంలో ప్రతి జిల్లాకు నవోదయ కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయటం జరుగుతుందని జగిత్యాల జిల్లా ఏర్పడ్డ 9ఎండ్ల కు మంజూరు ఇచ్చారని అన్నారు.కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు పాత ఎస్పీ కార్యాలయం కేటాయించడం జరిగిందని,కొన్ని చిన్నపాటి మరమ్మత్తులు కూడా చేపట్టడం జరిగిందని, చల్గల్ లో 5 ఎకరాల లో స్థలం కలెక్టర్ కేంద్రీయ విద్యాలయం




ఏర్పాటుకు పంపారని,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా కృషి చేస్తున్నారు అని అన్నారు.ఎంపీ వైఖరి మారాలని జగిత్యాల మేధావులు ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.గతంలో వాలంతరి క్షేత్రం సేవలు నామ మాత్రంగా ఉండడం వల్ల కోరగానే గత ప్రభుత్వం లో పండ్ల వ్యాపారులకు స్థలం కేటాయించడం జరిగింది. గతంలో మంత్రిగా చేసిన జీవన్ రెడ్డి హయాంలో సైతం వ్యాపారులు షెడ్లు వేసుకొని వ్యాపారం చేశారు.వారికి కూడా డబ్బులు ఇచ్చారా అని ప్రశ్నించారు...? కావాలని వ్యక్తిగత దూషణలు, వ్యక్తిత్వ హననం చేయటం తగదని ప్రజలు అన్ని గమనిస్తారని అన్నారు. డబ్బుల కోసం రాజకీయాలు చేసే వ్యక్తిత్వం తనది కాదని అన్నారు. కేంద్రం చల్గల్ వాలంతరి క్షేత్రంను శాస్త్రవేత్తలకు, రైతులకు జాతీయ సహజ వ్యవసాయ శిక్షణ కోసం 2025 ఏప్రిల్ 26న కేంద్రం రాష్ట ప్రభుత్వనికి వాలంతరి క్షేత్రం ఉపయోగపడాలని లేఖ పంపింది అని దానిలో భాగంగా మంత్రి ఉత్తమ్ కేంద్రీయ విశ్వ విద్యాలయం 2 ఎకరాలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు 10 ఎకరాలు కేటాయించారు అని అన్నారు.నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాలంతరి క్షేత్రంను సహజ వ్యవసాయ ఆర్గానిక్ ఫామ్ కోసం ఉపయోగించాలని ఆలోచన చేస్తున్నాయి అని అన్నారు. కేంద్రీయ విద్యాలయం చల్గల్ అని జీవో తేవడం తో ఇబ్బందిగా మారిందని అన్నారు.అయినా ప్రజల కోరిక మేరకు జిల్లా కలెక్టర్,రెవెన్యూ అధికారులు 5 ఎకరాల స్థలం కోసం పూర్తి సర్వే సిద్ధం చేసిందని కేంద్రీయ విద్యాలయం సంఘటన్ కు పంపారని అన్నారు, ఇప్పటికైనా కేంద్రీయ విద్యాలయం పై రాజకీయాలు మానుకోవ లని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య ,మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, జ్యోతి లక్ష్మణ్ ,పిసిసి సెక్రెటరీ బండ శంకర్, నాయకులు గట్టు సతీష్, మన్సూర్, చాంద్ పాషా, కొత్తమోహన్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, కమల్ ,బాలముకుందం, దుమల రాజకుమార్, అచ్యుత్ రావు ,నారపాక రమేష్, ప్రశాంత్ రావు ,బీరం రాజేష్, సాయి, ముఖేష్ ఖన్నా ,కూతురు రాజేష్ , కృదసు నవీన్, రామకృష్ణ రెడ్డి ,నలువల సురేష్, మల్లేశం గౌడ్ ,శ్రీనివాస్, ఆరుముల్ల పవన్ , సత్తన్న, నరేష్ ,చెట్టె మహేందర్, గంగాధర్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల విక్రయ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

-జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్.


జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూన్ 17

జగిత్యాల జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామం లోని పీఏసీఎస్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా యూరియా అప్ ద్వారా విక్రయాలను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులకు కావలిసిన యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. అప్ ద్వారా యూరియా బుక్ చేసుకుని కొనుగోలు చేయాలని సూచించారు.



సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన గోదాముల నిర్మాణానికి సంబంధించి పనులు తక్షణమే చేపట్టాలని కలెక్టర్ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ను ఆదేశించారు.జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు గ్రామంలో గోదాముల నిర్మాణానికి సంబంధించి ప్రదిపాదిత స్థలాన్ని పరిశీలించారు.జిల్లాలో పెరుగుతున్న పంటల దిగుబడికి అనుగుణంగా గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాబార్డ్ సహకారంతో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదిత గోదాముల నిర్మాణం తో జాబితాపూరు ప్రాంతం జిల్లాలో ధాన్యం నిల్వ కేంద్రం గా మారుతుందని అన్నారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాముల నిర్మాణాన్ని పరిశీలించారు.అంతర్గాం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా సహకార అధికారి చెరుకు మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్, ఏడిఏ నాయక్, రూరల్ తాశీల్దార్ హకీం తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల భద్రతే లక్ష్యం.. జిల్లా వ్యాప్తంగా స్కూల్, కాలేజీ బస్సులపై ప్రత్యేక తనిఖీలు









-ఫిట్‌నెస్ లేని బస్సులకు నో ఎంట్రీ.. విద్యార్థుల రవాణాపై అధికారుల నిఘా
-స్కూల్ బస్సుల భద్రతపై ఉక్కుపాదం.. జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు
-పాఠశాల యాజమాన్యాలకు ఎస్పీ హెచ్చరిక.. ఫిట్‌నెస్ లేని వాహనాలను నడపొద్దు
-విద్యార్థుల భద్రత విషయంలో రాజీ లేదన్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 17 (తెలంగాణ పత్రిక):


పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మెదక్ జిల్లా పోలీసు శాఖ, రవాణా శాఖ సంయుక్తంగా జిల్లావ్యాప్తంగా స్కూల్, కాలేజీ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నాయి. విద్యార్థులు ప్రతిరోజూ సురక్షితంగా విద్యాసంస్థలకు చేరుకునేలా అన్ని భద్రతా ప్రమాణాలు అమలులో ఉన్నాయా లేదా అన్న అంశంపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంతో పాటు అన్ని సబ్‌డివిజన్లు, సర్కిళ్ల పరిధిలోని పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సులను సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, రవాణా శాఖ అధికారులతో కలిసి తనిఖీ చేస్తున్నారు. ఈ తనిఖీలలో బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, బ్రేకుల పనితీరు, టైర్ల పరిస్థితి, హెడ్‌లైట్లు, ఇండికేటర్లు, అత్యవసర నిష్క్రమణ ద్వారాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ, సీసీ కెమెరాలు తదితర భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అదేవిధంగా డ్రైవర్లకు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, అనుభవం, వాహనాలకు సంబంధించి అవసరమైన పత్రాలు ఉన్నాయా లేదా అనే అంశాలను కూడా అధికారులు తనిఖీ చేస్తున్నారు. విద్యార్థుల రవాణాలో ఉపయోగించే వాహనాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. తనిఖీల సందర్భంగా గుర్తించిన లోపాలను సంబంధిత పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు వెంటనే సరిచేయాలని సూచించారు. భద్రతా ప్రమాణాలు పాటించని వాహనాలపై మోటారు వాహనాల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్ఐ గంగరాజు, మనోరబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఈర్ల సురేందర్‌పై చర్యలు తీసుకోవాలి

-కుక్క శ్రావణ్‌కుమార్, 26వార్డు కౌన్సిలర్ అభ్యర్థి

పెద్దపల్లి ప్రతినిధి , జూన్ 17 ( తెలంగాణ పత్రిక )

ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతూ, మరోపక్క భూసెంటిల్‌మెంట్స్ చేస్తున్నాడని ఈర్ల సురేందర్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి పట్టణానికి చెందిన కుక్క శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. రంగంపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 66/బీ భూమి వివాదానికి సంబంధించి బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు ఆయన కుటుంబ సభ్యులపై ఈర్ల సురేందర్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తనకు కాలు విరిగింది అంటూ, మీడియా సాక్షిగా




ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను ప్రాధయపడి, ఇప్పుడు అధికారం పోగానే తెలంగాణ తెచ్చినంటువంటి నాయకుడిపై వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదన్నారు. అలాగే ఈర్ల సురేందర్ ప్రభుత్వ ఉద్యోగిగా కమాన్‌పూర్ మార్కెట్‌లో విధులు నిర్వహించాల్సి ఉండగా, విధులకు హాజరు కాకుండా ఇతర కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని ఆరోపించారు. ప్రజల పన్నులతో జీతం పొందుతూ ప్రభుత్వ బాధ్యతలను నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ డబ్బు, మద్యం పంపిణీ చేసిందని ఆరోపించారు. అలాగే ఈర్ల సురేందర్ ఎంపీటీసీగా పనిచేసిన కాలంలో 25,26వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పలువురి నుంచి డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలపై కూడా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మార్కెటింగ్ శాఖ అధికారులు స్పందించి ఈర్ల సురేందర్‌పై వచ్చిన ఆరోపణలను సమగ్రంగా విచారించి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన







**-ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్**

ముధోల్:17జూన్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మంజూరైన రూ 20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర ఈ భవనానికి శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం కింద రూ. కోటి నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు నూతన చెత్త సేకరణ వాహనాలకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంచూరు పత్రాలను అందజేశారు. ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో కొన్ని ఏళ్లుగా మూతపడిన పోస్టుమార్టం గదులను వాడుకలోకి తీసుకువచ్చి పునః ప్రారంభించారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా గ్రామస్తులు సౌకర్యార్థం కోసం నూతన బోర్ వెల్ ను ప్రారంభించారు. అనంతరం నూతన ఇందిరమ్మ గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులను కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాహనాల్లో చెత్తను వేయాలని ఉన్నారు. పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్, ఎంపీడీవో లవ కుమార్,ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్,ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అనిల్ కుమార్ జాదవ్, వార్డు సభ్యులు అజీజ్, సాయినాథ్, విశ్వంబర్, సతీష్,గంగాధర్,జానకి పటేల్,నాయకులు పట్టేపురం సతీష్ రెడ్డి,తాటివార్ రమేష్, ధర్మ పూరి శ్రీనివాస్,జీవన్,మోహన్ యాదవ్, గడ్డం సుభాష్, ఇమ్రాన్ ఖాన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిజిల్లాల ప్రశాంత్**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 17 ( తెలంగాణ పత్రిక )

భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాస ంస్థలలో అధిక ఫీజుల దందా ను అరికట్టాలని జిల్లా విద్యాఅధికారినికి వినతిపత్రం అందజేశారు అనంత రం ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా అధిక ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపబడుతోందని ముఖ్యంగా స్కూల్ యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, టై, బెల్ట్లు ఇతర సానిటరీ ఐటమ్స్ వంటి వస్తువులను విద్యాసంస్థలే బలవంతంగా అమ్మిస్తూ అక్రమ వాణిజ్యానికి పాల్పడుతున్నాయి.ఈ పరిస్థితుల వలన విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇది విద్యను వ్యాపారంగా మార్చే ప్రమాదకర పరిస్థితికి దారితీస్తో ంది.కాబట్టి ప్రైవేట్ విద్యాసంస్థలలో జరుగుతున్న ఫీజుల దోపిడీని వెంటనే అరికట్టాలని స్కూల్స్ ద్వారా బలవంతంగా యూనిఫామ్స్, పుస్తకాలు ఇతర వస్తువుల విక్రయాన్ని నిలిపివేయాలని విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమాలకు పాల్పడుతున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు.ఈ అంశంపై వెంటనే చర్యలు తీసుకొని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ.కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ నాయకులు గంప నరేష్ సాయి చరణ్, అభివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా బుకింగ్ యాప్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్







**-ప్రతి రైతుకు తగినంత ఎరువులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.**

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ప్రతినిధి జూన్ 17 ( తెలంగాణ పత్రిక )

రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను సులభంగా బుక్ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం టేకులపల్లి మండలంలోని బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అవసరాల కోసం సుమారు 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని, ప్రస్తుతం 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందన్నారు. యూరియాను అవసరానికి మించి వినియోగించడం వల్ల భూసార సాంద్రత తగ్గిపోవడంతో పాటు భవిష్యత్తులో అధిక మొత్తంలో ఎరువులు వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచించే శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ సమతుల్య ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో మొక్కజొన్న సాగు జరిగిందని, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు పంటల వైవిధ్యీకరణ, పంట మార్పిడి పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. టేకులపల్లి మండలంలో ఐదు రైతు వేదికల ద్వారా యూరియా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 18001237157 సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ ప్రతి రైతుకు తగినంత ఎరువులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.గత సీజన్‌లో రికార్డు స్థాయిలో మొక్కజొన్నను 2400 మద్దతు ధరకు కొనుగోలు చేసి, 1800 కు ప్రభుత్వం విక్రయించిందని నష్టాన్ని ప్రభుత్వమే భరించి రైతులకు అండగా నిలిచినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వంపై కొందరు తప్పుడు ప్రచారాలు చేపడుతున్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులు ఇంటి నుంచే యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించడం కూడా అందులో భాగమేనన్నారు.రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తూ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతులకు యూరియా బస్తాలను జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా అందజేశారు. టేకులపల్లి పర్యటనలో భాగంగా ఏ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు ధారావత్ చుక్కి, భర్త టిక్లీ నిర్మిస్తున్న ఇంటిని సందర్శించి నిర్మాణ పనుల పురోగతి, నిధుల విడుదల తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్కినేని సురేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సర్పంచ్ బోడ బాలు, కొత్తగూడెం ఆర్డీఓ మధు, సహకార శాఖ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో రెండవ రోజు టీజీ టెట్ పరీక్షలు

**-జిల్లా కలెక్టర్ అంకిత్**




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 17

జిల్లాలో టీజీ టెట్ జూన్-2026 పరీక్షల రెండవ రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. పాల్వంచ లోని అనూ బోస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఉదయం సెషన్‌లో 67 మందికి గాను 45 మంది, మధ్యాహ్నం సెషన్‌లో 145 మందికి గాను 134 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ పరీక్షల ప్రశాంత నిర్వహణకు చర్యలు చేపట్టారని ఒక ప్రకటన లో తెలిపారు .

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సర్పంచ్

కొడిమ్యాల, జూన్ 17,తెలంగాణ పత్రిక.



కోడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధికి చెందిన గడిల కృష్ణవేణి -శ్రీనివాస్ నూతనంగా నిర్మించుకున్న ఇంటిని సర్పంచ్ సామంతుల గంగవ్వ ప్రారంభించారు. ఈ సందర్భంగా గడిల కృష్ణ వేణి - శ్రీనివాస్ కు గంగవ్వ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు మల్లికార్జున్ రెడ్డి, మహంకాళి గంగయ్య , సామంతుల అనిల్, పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై బీఎల్ఓ లకు ప్రత్యేక శిక్షణ



ముధోల్:17జూన్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని రైతు వేదికలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బుధవారం బాసర, ముధోల్ తహసిల్దార్ లు పవన్ చంద్ర, శ్రీలతలు బీఎల్ఓలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన తాజా మార్గదర్శకాలు, ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, ఇంటింటి గణన విధానం, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, ఓటర్ల వివరాల ధ్రువీకరణ, మరణించడం,అభ్యంతరాల స్వీకరణ,బీఎల్ ఏల విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి ఇంటింటికి గణన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయి లో సమర్థవంతంగా పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బాసర,ముధోల్ మండలాల బీఎల్ ఓలు పాల్గొన్నారు.

# బొల్లెం చేరువు లో 'అంగన్ వాడీ బాట పిల్లలకు బంగారు బాట' కార్యక్రమం

కొడిమ్యాల, జూన్ 17, తెలంగాణ పత్రిక.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన కార్యక్రమం 'అంగన్ వాడీ బాట - పిల్లలకు బంగారు బాట' కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామం బొల్లెం చేరువు లో బుధవారం అంగన్వాడీ టీచర్ కనకట్ల లత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ లత మాట్లాడుతూ,మహిళలు, చిన్నారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. మాతాశిశు ఆరోగ్య రక్షణ, గర్భిణీలకు మరియు చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని గుర్తుచేశారు. ప్రజలందరూ అంగన్‌వాడీ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.

## ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం



కొడిమ్యాల, జూన్ 17,తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బొల్లెంచెరువు గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మూతపడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గ్రామ సర్పంచ్ సామంతుల గంగవ్వ కృషితో తిరిగి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తుడు కనకట్ల రవి మాట్లాడుతూ,గ్రామ ప్రజలకు ఆనందదాయకమైన విషయం. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలను పునఃప్రారంభించేందుకు సర్పంచ్ సామంతుల గంగవ్వ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ , జిల్లా పరిషత్ కాంప్లెక్స్ హెచ్ఎం , ఉపాధ్యాయులు,గ్రామస్తులు కనకట్ల రవి, ఉత్తేమ్ మల్లయ్య, దండవేణి గంగయ్య, కొండయ్య, సామంతుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రబీ 2025-26 సీజన్‌లో 3.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 17, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రబీ 2025-26 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. జిల్లాలో ఏర్పాటు చేసిన మొత్తం 236 కొనుగోలు కేంద్రాల ద్వారా తేది 16.06.2026 వరకు 46,378 మంది రైతుల నుంచి 3.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది.జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు ట్రక్ చీట్ ప్రకారం తరలించాల్సి ఉంటుంది.ధాన్యం తరలింపు ప్రక్రియలో ఏవైనా అవకతవకలు జరిగినా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా సంబంధిత కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు, ఏపీఎంలు , సీఈఓలు , సీసీలు , బాధ్యత వహించాల్సి ఉంటుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి తెలిపారు.ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం, హైదరాబాద్ వారు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్నారని, కావున అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ



ఇల్లంతకుంట జూన్ 17 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం పదవ తరగతిలో పరీక్షల్లో 500 పై మార్కులు సాధించిన 23 మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గ్రామ సర్పంచ్ మామిడి రాజు ఘనంగా సత్కరించారు. బడిబాట' కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఫిన్లాండ్ పర్యటన ముగించుకు వచ్చిన ఉపాధ్యాయుడు వి. మహేష్ చంద్రను కూడా సర్పంచ్ సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని, కార్పొరేట్‌కు తీసిపోని బోధన ఇక్కడ ఉందని చెప్పారు. ఫిన్లాండ్ వెళ్లి వచ్చిన మహేష్ చంద్ర సార్ అక్కడి విధానాలతో పాఠశాలను ఉన్నత స్థానంలో నిలుపుతారని ఆకాంక్షించారు. ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రేమలత మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల శ్రమ, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ విజయం సాధ్యమైందన్నారు. సర్పంచ్, ఎస్ఎంసి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు శర్మ, ఎస్ఎం సి చైర్మన్ కే. వినోద్, వార్డుమెంబర్ వంశీ, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో టీకాకరణ కార్యక్రమాలను పరిశీలించిన

-జిల్లా శిశు ఆరోగ్య �œ టీకాల అధికారి డా. ప్రతాప్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 17





జిల్లా శిశు ఆరోగ్య టీకాల అధికారి డా. ప్రతాప్ బుధవారం పాత కొత్తగూడెం సఫాయి బస్తీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న సాధారణ టీకా కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా టీకాల నిల్వ, కోల్డ్ చైన్ నిర్వహణ, యూ-విన్ పోర్టల్‌లో నమోదు వివరాలు, లబ్ధిదారుల హాజరు, వ్యాక్సిన్ వినియోగం, సెషన్ సైట్ నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. అర్హులైన ప్రతి చిన్నారికి గర్భిణీ స్త్రీలకు సకాలంలో టీకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే టీకాకరణ కార్యక్రమాల నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు, యూ-విన్ పోర్టల్‌లో వెంటనే ఆన్‌లైన్ నమోదులు పూర్తి చేయాలని, ఎటువంటి పెండెన్సీలు లేకుండా చూడాలని సూచించారు. టీకా ద్వారా నివారించగల వ్యాధుల నియంత్రణలో సాధారణ టీకాకరణ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ( సి హెచ్ ఓ) నాగభూషణం, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఇతర ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. లను సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న సాధారణ టీకాకరణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా టీకాల నిల్వ, కోల్డ్ చైన్ నిర్వహణ, యూ-విన్ (యు-విన్) పోర్టల్‌లో నమోదు వివరాలు, లబ్ధిదారుల హాజరు, వ్యాక్సిన్ వినియోగం, సెషన్ సైట్ నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. అర్హులైన ప్రతి చిన్నారికి గర్భిణీ స్త్రీలకు సకాలంలో టీకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే టీకాకరణ కార్యక్రమాల నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు, యూ-విన్ పోర్టల్‌లో వెంటనే ఆన్‌లైన్ నమోదులు పూర్తి చేయాలని, ఎటువంటి పెండెన్సీలు లేకుండా చూడాలని సూచించారు. టీకా ద్వారా నివారించగల వ్యాధుల నియంత్రణలో సాధారణ టీకాకరణ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగభూషణం, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఇతర ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంటతో అధిక ఆదాయం పొందే అవకాశం





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 17, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరం నుండి ఆయిల్ పామ్ పంట సాగు ప్రారంభమైంది. 2022-23 నుండి 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు నాలుగు సంవత్సరాల కాలంలో జిల్లాలో మొత్తం 2,515 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోంది.ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తర్వాత నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది. మొదటి సంవత్సరం ఎకరానికి సుమారు 4 నుంచి 5 టన్నుల దిగుబడి వస్తుండగా, ప్రతి సంవత్సరం దిగుబడి క్రమంగా పెరుగుతూ ఎనిమిదో సంవత్సరం నుంచి 10 నుంచి 11 టన్నుల వరకు ప్రతి సంవత్సరం దిగుబడి పొందే అవకాశం ఉంటుంది. ఈ దిగుబడి సుమారు 35 సంవత్సరాల వరకు కొనసాగుతుంది.మొక్కలు నాటిన నాలుగో సంవత్సరం నుంచి 35 సంవత్సరాల వరకు రైతులకు ప్రతి నెలా ఆదాయం వచ్చే దీర్ఘకాలిక పంటగా ఆయిల్ పామ్ ఉపయోగపడుతుంది.జిల్లాలో ఒకే రోజు 239 మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ దిగుబడి రావడం జరిగింది. ప్రస్తుతం టన్ను ధర రూ.23,582/- ఉండగా, ఒకే రోజులో రైతులకు సుమారు రూ.57,00,628/- ఆదాయం లభించింది. దీంతో రాజన్న సిరిసిల్ల జిల్లా వాతావరణ పరిస్థితులకు ఆయిల్ పామ్ పంట అనుకూలంగా ఉందని స్పష్టమవుతోంది. రైతులు పంట మార్పిడిలో భాగంగా ఆయిల్ పామ్ సాగును చేపట్టి అధిక దిగుబడి, స్థిరమైన ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి ఆర్. శరత్ బాబు కోరారు.

-ప్రభుత్వ ప్రోత్సాహకాలు

రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రైతులకు పలు రాయితీలు అందిస్తోంది.ఆయిల్ పామ్ మొక్క ఒక్కింటికి రూ.20/- ప్రోత్సాహకం ఎకరానికి అంతర కృషి కోసం రూ.2,100/-,ఎరువుల కోసం ఎకరానికి రూ.2,100/-ఈ సహాయం నాలుగు సంవత్సరాల పాటు అందజేయబడుతుంది.అలాగే బిందు సేద్యం పరికరాలను ఎస్సీ/ఎస్టీ రైతులకు 90 శాతం రాయితీతో,బీసీ, మహిళా, చిన్న మరియు సన్నకారు రైతులకు 80 శాతం రాయితీతో,ఇతర రైతులకు 70 శాతం రాయితీతో సరఫరా చేయబడుతుంది.ఆసక్తి గల రైతులు తమ సమీప వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి లేదా డివిజనల్ ఉద్యాన అధికారులను సంప్రదించవచ్చు. సంప్రదించవలసిన అధికారులు: సి.హెచ్. లోకేష్ -- 8977714048 (వేములవాడ), గోవర్ధన్ -- 8977714049 (సిరిసిల్ల)

## విరేచనాలు, వాంతులతో అస్వస్థతకు గురైన బాధితులను పరామర్శించిన డీఎంహెచ్ఓ డాక్టర్ ఏంజెలా అల్ఫ్రెడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 17, తెలంగాణ పత్రిక





రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని కేసీఆర్ కాలనీలో బుధవారం డీఎంహెచ్ఓ డాక్టర్ ఏంజెలా అల్ఫ్రెడ్ పర్యటించారు. కాలనీలోని 17 మంది చిన్నారులు, ముగ్గురు పెద్దలు విరేచనాలు, వాంతులతో అస్వస్థతకు గురై సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ బాధితుల కుటుంబ సభ్యులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్‌తో మాట్లాడి చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు.బాధితులు ముందు రోజు పానీపూరి తినడం వల్లే అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.అనంతరం డీఎంహెచ్ఓ కేసీఆర్ కాలనీ ప్రాంతాన్ని సందర్శించి, ప్రజల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ముందస్తు చర్యల్లో భాగంగా రెండు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఆరోగ్య సర్వే నిర్వహించారు. కాలనీలోని ప్రజలకు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యంక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎల్. నాగేందర్ బాబు, తంగళ్లపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం - ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు

తెలంగాణ పత్రిక దమ్మపేట, జూన్ 17

వార్డుల్లో ఉన్న సమస్యలను తోటి వార్డు సభ్యులతో కలిసి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని దమ్మపేట ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం 4, 6, 7 వార్డులలో రోడ్లపై గుంతలలో మట్టి పోయించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ గుంతలు వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి వేళల్లో వాహనదారులు గుంతలు గమనించకుండా వాహనాలు నడిపే వారికి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాం



అన్నారు, వీధుల్లో ఇరువైపులా చెత్తను, పిచ్చి మొక్కలను సిబ్బంది తో శుభ్రం చేయించారు. పెన్షన్ అప్లికేషన్ లను ప్రజల వద్దకే వచ్చి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, సిబ్బంది పగడాల గోపి తదితరులు ఉన్నారు.

# ఏరియాలో కొత్తగూడెం & ఇల్లందు ఏరియాలకు
## సంయుక్తంగా 20వ & 18వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం







**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 17**

కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్.సి.ఓ. ఏ క్లబ్ మంగళవారం న కొత్తగూడెం ఑ ఇల్లందు ఏరియాలకు సంయుక్తంగా 20వ ఑ 18వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగినది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, గని ప్రమాదాలలో మరణించిన వారికి మౌనం పాటించారు. రక్షణ గురించి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా సేఫ్టీ అధికారి ఎం. వెంకటేశ్వర రావు గత 19వ రక్షణ సమావేశ మినిట్స్ పై ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు 19వ నేషనల్ సేఫ్టీ కాన్ఫరెన్స్ మినిట్స్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగినది. రక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని జీరో హాం ( ప్రమాద రహిత) తో పనిచేయాలని తెలియజేశారు. అనంతరం ఇల్లందు ఏరియా గత 17వ రక్షణ సమావేశ మినిట్స్ పై ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగినది. అనంతరం యూనియన్ ప్రతినిధులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు, అన్ని గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు రక్షణ పై చర్చించారు. అనంతరం డీజీఎంఎస్ అధికారులు, డిడిఎమ్ఎస్ మాట్లాడుతూ గనుల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి, గనుల్లో ప్రమాదాల నియంత్రణకు సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు చేపట్టాలని తెలియజేశారు అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేసినందుకు కొత్తగూడెం ఇల్లందు ఏరియా వారిని అభినందించారు, ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరంలో కూడా రక్షణను ఇంకా మెరుగుపరచుకొని రక్షణతో కూడిన ఉత్పతి చేయాలని తగు సూచనలు, సలహాలు ఇవ్వటం జరిగింది. కొత్తగూడెం ఑ ఇల్లందు ఏరియాలలోని అన్ని యూనియన్ ప్రతినిధులు, అన్ని గనుల ఏజెంట్లు ప్రాజెక్టు ఆఫీసర్స్, శాఖధిపతులు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూపు ఇంజనీర్స్, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్స్, ఏరియా ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులు వర్క్ మైన్ ఇన్స్పెక్టర్స్, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రతినిధులు, యూనియన్ నాయకులు గనుల యొక్క పనితీరు రక్షణపై తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఑ ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు తో పాటు ఐ. సత్యనారాయణ, డిఎంఎస్ (మైనింగ్), హైదరాబాద్ రీజియన్ టి. హరి ప్రసాద్, డిడిఎమ్ఎస్ (మైనింగ్) ఎస్కే. నాగుల్ మీరా, డిడిఎమ్ఎస్ (ఎలక్ట్రికల్) సుధీర్ కుమార్ బొల్లా, డిడిఎమ్ఎస్ (మెకానికల్) వి. మల్లికార్జున్, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటిసి, కొత్తగూడెం (ఏ) ఎండి. రజాక్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్, కొత్తగూడెం ( ఏ) ఎస్. వి. రమణ మూర్తి, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటిసి, కార్పొరేట్ ఎస్. పీతాంబరం, ఐ ఎన్ టి సి వైస్ ప్రెసిడెంట్, కార్పొరేట్రీ ఎస్. సుధాకర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ, సత్తుపల్లి (ఎస్ పి ఎల్) కోటేశ్వర రావు, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్, సత్తుపల్లి (ఎస్ పి ఎల్)ఎండి. నజీర్ అహ్మద్, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటీయూసీ ఇల్లందు ( వై ఎల్ డి) కె. వెంకటేశ్వర్లు, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్, ఇల్లందు (వై ఎల్ డి) ఎస్. వెంకట చారి, సీఎం ఓ ఏ ఐ కార్పొరేట్రీ ఎం.వి. నరసింహారావు, సీఎంఓఏఐ కొత్తగూడెం (ఏ) శివ ప్రసాద్, సీఎం ఓ ఏ ఐ, ఇల్లందు (వై ఎల్ డి) కె. సాయి బాబు, జిఎం (సేఫ్టీ) కార్పొరేట్రీ సిహెచ్. శ్రీనివాస్, జిఎం సత్తుపల్లి ఎం. షాలెం రాజు, జిఎం కొత్తగూడెం (కేజీఎం)వీసం కృష్ణయ్య, జిఎం, ఇల్లందు (వై ఎల్ డి) కృష్ణ గోపాల్ తివారీ, జిఎం (సేఫ్టీ), కొత్తగూడెం రీజియన్ఆర్. కిరణ్ రాజ్‌కుమార్, సిఎంఓ (సీఎంఓ) ఎం. ఉష / జి. సునీల, ఎసిఎంఓ (ఏసీఎంఓ), మెయిన్ హాస్పిటల్ (ఎం హెచ్), కొత్తగూడెం (కేజీఎం), అన్ని గనుల వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ కాంట్రాక్ట్ రిప్రజెంటేటివ్స్, అన్ని యూనియన్ ప్రతినిధులు, అన్ని గనుల ఏజెంట్లు ప్రాజెక్టు ఆఫీసర్స్, శాఖధిపతులు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూపు ఇంజనీర్స్, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్స్, ఏరియా స్ట్రక్చర్ కమిటీ సభ్యులు, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రతినిధులు, యూనియన్ నాయకులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల వద్దకు వచ్చిన చైర్మన్.. వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మానవీయ దృశ్యం

**-ఆపన్న హస్తం.. ఆత్మీయ పలకరింపు.. దివ్యాంగులకు భరోసానిచ్చిన పుల్కం రాజు**
**-మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మానవతా దృక్పథానికి దివ్యాంగుల భావోద్వేగం**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 17, తెలంగాణ పత్రిక**





వేములవాడ పట్టణ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఒక మానవీయ సంఘటన చోటుచేసుకుంది. సాధారణంగా సామాన్యులు అధికారుల గదుల చుట్టూ తిరగడం చూస్తుంటాం. కానీ, ఇందుకు భిన్నంగా మున్సిపల్ చైర్మన్ స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి సమస్యను తెలుసుకున్నారు. పట్టణానికి చెందిన ఇద్దరు దివ్యాంగులు జీవనోపాధి కోసం ప్రభుత్వం ఇచ్చే వికలాంగుల రుణాలకు దరఖాస్తు చేసుకునేందుకు మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. అయితే, వారు నడవలేని స్థితిలో ఉండటంతో కార్యాలయం లోపలికి వెళ్లలేక, ఎండలోనే తమ ప్రత్యేక వాహనాలపై బయట నిలిచిపోయారు. ఈ విషయాన్ని గమనించిన మున్సిపల్ సిబ్బంది చైర్మన్ పుల్కం రాజుకు సమాచారం అందించారు. ఆ వెంటనే చైర్మన్ తన చాంబర్ నుంచి బయటకువచ్చారు. వాహనాలపై ఉన్న దివ్యాంగులను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోన్లు అందితే తాము చిన్నపాటి కిరాణా లేదా చిరు వ్యాపారాలు చేసుకుని సొంతంగా జీవనోపాధి పొందుతామని వారు చైర్మన్‌కు వివరించారు. దివ్యాంగుల ఆత్మవిశ్వాసానికి చలించిన చైర్మన్.. వెంటనే అధికారులను అక్కడికే పిలిపించారు. అర్హులైన ఆ ఇద్దరికీ ఎలాంటి ఆలస్యం లేకుండా, త్వరితగతిన లోన్లు అందించేలా అవసరమైన అధికారిక ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు. నడవలేని స్థితిలో ఉన్న తమ వద్దకే వచ్చి కొండంత అండగా నిలిచిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మానవతా దృక్పథానికి దివ్యాంగులు భావోద్వేగంతో హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిరుద్యోగులపై లాఠీచార్జ్ దారుణం..సిరిసిల్లలో బీఆర్ఎస్వీ నిరసన

**-ప్రభుత్వం కేసులు ఎత్తివేసి ఉద్యోగాల భర్తీక షెడ్యూల్ ప్రకటించాలి: కంచర్ల రవి గౌడ్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 17, తెలంగాణ పత్రిక**



రాష్ట్రంలో ఉద్యోగాల కోసం పోరాడుతున్న నిరుద్యోగ యువతపై ప్రభుత్వం లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో బుధవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం నిరుద్యోగ యువతపై లాఠీలు ప్రయోగించడం దురదృష్టకరమని అన్నారు. తమ హక్కుల కోసం ప్రశ్నిస్తున్న యువతపై కేసులు నమోదు చేయడం, లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. నిరుద్యోగ యువతపై నమోదు చేసిన కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని, రాష్ట్రంలోని ఖాళీ ఉద్యోగాల భర్తీకి స్పష్టమైన షెడ్యూల్‌ను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పించకుండా వారి గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. "నిరుద్యోగులపై లాఠీలు కాదు.. ఉద్యోగాలు ఇవ్వాలి" అని కంచర్ల రవి గౌడ్ పేర్కొన్నారు. యువత హక్కుల సాధన కోసం బీఆర్ఎస్వీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి వినయ్ కుమార్, ఎండీ అజూ, బల్యాల ప్రవీణ్, శశి, ఎస్.కె. జుమీర్, శివ, అనిరుద్, రాజు, నరేష్, రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్‌కు గురైన చిన్నారులను పరామర్శించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 17, తెలంగాణ పత్రిక**



సిరిసిల్ల జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫుడ్ పాయిజన్‌కు గురైన చిన్నారులను బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ పరామర్శించారు. తంగళ్లపల్లి మండలంలోని కేసీఆర్ నగర్‌లో పానీపూరి తినడంతో అస్వస్థతకు గురైన చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని ఆయన వైద్యులు, చిన్నారుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. బాధిత చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి అధికారులను కోరారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బల్యాల ప్రవీణ్, ఎస్.కె. అజ్జు, శశి తదితరులు పాల్గొన్నారు.

## వల్లభాపూర్ లో అంగన్వాడి బడిబాట

**-సూపర్ వైజర్ వెంకటరమణ ఆధ్వర్యంలో**




**కోటగిరి పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 17.**

కోటగిరి మండల మండలంలోని వల్బాపూర్ గ్రామంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సూపర్వైజర్ వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ ర్యాలీ నిర్వహించి పిల్లల తల్లిదండ్రులకు అమ్మబాట అంగన్వాడి బాట పై అవగాహన సదస్సును కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుష్పవతి విట్టల్ పటేల్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు బాలలక్ష్మి స్వరూప పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సమగ్ర వికాసం

**-నంగునూరు సర్పంచి సనాదుల బాలపోచయ్య**



**నంగునూరు, జూన్ 17( తెలంగాణ పత్రిక):**

చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అంగన్వాడి కేంద్రాలు దోహదం చేస్తాయని నంగునూరు సర్పంచి సనాదుల బాల పోచయ్య అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "అమ్మ మాట – అంగన్వాడి బాట" కార్యక్రమంలో పాల్గొన్నారు. పూర్వ ప్రాథమిక విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించి, చిన్నారుల విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. ఈసీసీఈ (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులతో పాటలు పాడించారు. ఆటలు ఆడించారు. విద్యా సంబంధ కార్యక్రమాలు చేపట్టారు. వారి ప్రతిభను వెలికి తీసేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి బాల పోచయ్య మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక, మేధో వికాసానికి అంగన్వాడి కేంద్రాలు పునాది వేస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కోల శ్రీధర్ గౌడ్, అంగన్వాడి టీచర్ సుద్దాల లక్ష్మి, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారులకు విద్యా సామగ్రిని అందజేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

## వేదోక్తంగా సామూహిక అక్షరాభ్యాసం



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 17 (తెలంగాణ పత్రిక):**

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రుల సమక్షంలో ఈ కార్యక్రమం వేదోక్తంగా నిర్వహించారు. రామంచ రామాలయ పూజారి ప్రవీణ్ సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 16 మంది విద్యార్థులచే సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం విద్యార్థులను ఆశీర్వదించి మిఠాయిలు పంచిపెట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యంసాని వెంకట సురేశ్ కుమార్, ఏఏపీసీ చైర్ పర్సన్ హేమలత ఉపాధ్యాయులు సునీత, ఆబేదా బేగం, నాగమణి, వరప్రసాద్, యాదయ్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తిప్పాయిపల్లి, మల్కాపూర్, మల్లాపూర్ గ్రామాల దశాబ్దాల కల సాకారం

-నూతన ఆర్టీసీ బస్సు ప్రారంభం.. ప్రయాణ కష్టాలకు తెర

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 17, తెలంగాణ పత్రిక




రవాణా సౌకర్యాలు లేక ఇన్నాళ్లుగా ఇబ్బందులు పడుతున్న తిప్పాయిపల్లి, మల్కాపూర్, మల్లాపూర్ గ్రామాల ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. గ్రామాల విద్యార్థులు, రైతులు, కార్మికుల ప్రయాణ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నూతనంగా ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది.నూతనంగా ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సును చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలు, మహిళలతో కలిసి ముచ్చటించి, కొంతదూరం బస్సులో ప్రయాణించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ నియోజకవర్గంలో రవాణా సదుపాయం లేని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రారంభించిన ఈ బస్సు కరీంనగర్ నుంచి బయలుదేరి గంగాధర, మల్లాపూర్, మల్కాపూర్, తిప్పాయిపల్లి మీదుగా వేములవాడ వరకు రాకపోకలు సాగించనుంది.బస్సు సౌకర్యం అందుబాటులోకి రావడంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# కామారెడ్డిజిల్లాకాంగ్రెస్ పార్టీ భవననానికి భూమి కేటాయింపు హర్షణీయం

-జిల్లా ఉపాధ్యకులు నాగరాజ్ గౌడ్

కామారెడ్డి,జూన్17 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ భవనానికి జిల్లా కేంద్రంలో భూమి కేటాయించడం పట్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శాశ్వత చిరునామాగా ప్రజల సమస్యలను తీర్చే దిశగా జిల్లాలో భవన నిర్మాణానికి భూమి కేటాయింపుతో చారిత్రాత్మక అడుగు పడిందని ఆయన అన్నారు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం ఒక ఎకరం కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు జిల్లాలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ,ఎమ్మెల్యేలు మదన్ మోహన్ రావు, లక్ష్మీకాంతరావులు సహకరించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి అవసరమయ్యే భూమి సాధించిన డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ కృషి గర్వకారణమన్నారు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి సొంత కార్యాలయం లేకపోవడంతో భవన నిర్మాణానికి భూమి కేటాయించిన ప్రజా ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి, టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# విద్యార్థులను దోచుకుంటున్న ప్రైవేటు పాఠశాల యజమాన్యాలపై చర్యలు తీసుకోండి

-డిఇఓ కు వినతి పత్రం అందజేసిన టీజీవిపినాయకులు



కామారెడ్డి ,జూన్ 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా లో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో నోట్ బుక్స్ షూస్ స్కూల్ డ్రెస్సెస్ టైం బెల్ట్ అంటూ విద్యను ప్రైవేటు అన్నింటిని అధిక మోతాదులో డబ్బులు వసూలు చేస్తూ నోట్ బుక్స్ చాలా పాఠశాలలు అమ్మడం జరుగుతుంది అని అన్నారు ఇలా చేయడం ద్వారా బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరమైతున్నారని పేర్కొన్నారు అలాగే జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో సరైన అనుమతులు లేకుండా కొన్ని పాఠశాలలు నడిపిస్తున్నారు వెంటనే ఆ పాఠశాలల గుర్తింపుని రద్దు చేయాలి అని పేర్కొన్నారు అలాగే విద్యను వ్యాపారంగా చేసుకుని నడిపిస్తున్నటువంటి ప్రైవేటు విద్యాసంస్థల అధికారులపై చర్యలు తీసుకోవాలని డీఈఓని కోరడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు ఈ విషయంపై డిఇఓ గారు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ఖాన్ అభిషేక్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పుస్తకాలు పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 17, తెలంగాణ పత్రిక

ప్రభుత్వం ఉచిత మెరుగైన విద్య అందిస్తుందనీ,యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి తెలిపారు. జూన్ 17 న యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ పద్మావతి మాట్లాడుతూ కళాశాలలో ఈసారి 64 శాతం ఉత్తీర్ణత సాధించామని విశాలమైన తరగతి గదులున్నాయనీ, ఆర్.ఓ మినరల్ వాటర్ సౌకర్యం కలదనీ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన చేస్తున్నారనీ, ఉచిత పుస్తకాలు పంపిణీతో డిజిటల్ బోర్డులద్వారా సి.సి పర్యవేక్షణలో, ఆధునాతన సైన్స్ పరికరాలతో మెరుగైన విద్య అందిస్తున్నామనీ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధవహిస్తామనీ, ఎస్సీ,ఎస్టీ, బి.సి, ఈ.బి.సి, మైనారిటీ స్కాలర్షిప్ సౌకర్యం



కలదనీ, విశాలమైన క్రీడా ప్రాంగణం కలదనీ, జాతీయ స్థాయిలో ప్రముఖ కోచింగ్ సంస్థలైన ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా జె.ఇ.ఇ మొదలగు పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడుతున్నాయనీ, హాజరుకై ముఖ గుర్తింపు ఎఫ్.ఆర్.ఎస్ ఉంటుందనీ , ఎన్.ఎస్.ఎస్ ద్వారా సామాజిక సేవకులుగా తయారవుతారనీ, సర్టిఫికెట్స్ ఉద్యోగాల్లో ఉపపయోగపడుతాయనీ, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు యోగా మెడిటేషన్, టెలీమానస్, ఆంటీ డ్రగ్, ఒత్తిడి తగ్గించడానికి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయనీ, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ నిర్వహించబడుతాయనీ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన వారికి బిటెక్, ఫార్మసీలలో ఉచిత విద్య అందించబడుతుందనీ కళాశాలలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు చేరాలని సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, లైబ్రరీ ఇంచార్జీ వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత ,నీరటి విష్ణు ప్రసాద్, జ్యాతోతు శ్రీనివాస్, గజ్జెల గంగాధర్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమీ , బోధనేతర సిబ్బంది వి.విమల్ కుమార్ ,కనిమేని దేవేందర్, షాహినా సుల్తానా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు పనులు చేపట్టాలి

-మండల వ్యవసాయ అధికారి వి.గీత

-ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమం

నంగునూరు, జూన్ 17(తెలంగాణ పత్రిక):

ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవడమే కాక వర్షాల రాక ఆలస్యం జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం పనులు చేపట్టాలని నంగునూరు మండల వ్యవసాయాధికారి వి.గీత రైతులకు సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ఘనపురంలో ఎల్ నినో ప్రభావం పై రైతులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.



ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి గీత మాట్లాడుతూ రైతులు వరి సాగుపైనే ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణ పాటించాలని చెప్పారు. కందులు, పెసర్లు, మినుములు, జొన్నలు, సజ్జలు, నువ్వులు వంటి తక్కువ నీరు అవసరం ఉన్న పంటలను సాగు చేయడం మంచిదన్నారు. వర్షాలు ఆలస్యమైనా, తక్కువగా కురిసినా తట్టుకునే స్వల్పకాలిక పంట రకాలను ఎంపిక చేసుకోవాలని చెప్పారు. దీని వల్ల వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను తగ్గించుకుని ఆదాయ భద్రతను పొందవచ్చన్నారు. భూమిలో తగినంత తేమ ఉన్నపుడే విత్తనాలు విత్తుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ రూపొందించిన ఎల్ నినో అవగాహన కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి బి.ప్రవళిక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఘనంగా డిజిటల్ మెంబర్షిప్ & 'ఎస్.ఐ.ఆర్' పై సమీక్షా సమావేశం

-కేడర్‌లో నూతన ఉత్సాహం నింపిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రసంగాలు

-మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో కదంతొక్కిన గులాబీ దళం

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 17:(తెలంగాణ పత్రిక):-






రాబోయే రోజుల్లో రాజకీయంగా సరికొత్త వ్యూహాలతో దూసుకుపోయేందుకు, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు భారత్ రాష్ట్ర సమితి శ్రేణులు సన్నద్ధమయ్యాయి. నల్గొండ జిల్లా మిర్యాలగూడ టౌన్ నందిపహాడ్ లోని టిఎన్ఆర్ గార్డెన్స్ లో మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగింది. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే ఓ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గ నలుమూలల నుండి పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ ముఖ్య సమాలోచనల వేదికపైకి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ డిజిటల్ మెంబర్షిప్ ఇంచార్జ్ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మిర్యాలగూడ పార్టీ డిజిటల్ మెంబర్షిప్ ఇంచార్జ్ ఓ మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మరియు ఎమ్మెల్సి ఎంసీ కోటి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి విచ్చేశారు. సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ ప్రక్రియే పార్టీకి శ్రీరామరక్ష: నేతల పిలుపు సమావేశంలో ప్రధానంగా పార్టీ డిజిటల్ మెంబర్షిప్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మరియు (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ – ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ) ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీకి కార్యకర్తలే బలమైన పునాది. డిజిటల్ మెంబర్షిప్ ద్వారా ప్రతి ఒక్క కార్యకర్తను డిజిటల్‌గా అనుసంధానం చేసి, పార్టీ అండగా నిలుస్తుంది. అలాగే ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైంది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో దృష్టి సారించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా ఓటర్ల జాబితాలో అక్రమాలను అడ్డుకునేలా గులాబీ సైన్యం అప్రమత్తంగా ఉండాలి. ముఖ్య నేతల ఉద్ఘాటన రాజకీయ తీర్మానాలు క్షేత్రస్థాయి పోరాటాలకు సన్నద్ధం ఈ సమావేశం కేవలం అంతర్గత సమీక్షకే పరిమితం కాకుండా, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కేడర్‌కు దిశా నిర్దేశం చేసింది. ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేయాలని, కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశ ముఖ్యాంశాలు..నల్లమోతు భాస్కర్ రావు నాయకత్వానికి జేజేలు మిర్యాలగూడ నియోజకవర్గంలో నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సమున్నత ఐక్యతతో పనిచేస్తున్నాయని, నియోజకవర్గాన్ని బిఆర్ఎస్ కోటగా మార్చడంలో ఆయన కషి అనన్య సామాన్యమని నేతలు కొనియాడారు. డిజిటల్ మెంబర్షిప్ టార్గెట్ మిర్యాలగూడ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో డిజిటల్ మెంబర్షిప్ పూర్తి చేసి, ఉమ్మడి జిల్లాలోనే అగ్రగామిగా నిలపాలని ఇంచార్జ్ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మరియు బడుగుల లింగయ్య యాదవ్ పిలుపునిచ్చరు. కార్యకర్తలకు భరోసా:పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లుబెల్లి అమరేందర్ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఎండి.మోశిన్ అలీ, ఎండి. యూసుఫ్, నల్లమోతు సిద్ధార్థ, ధనావాత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, జొన్నలగడ్డ రంగా రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి,ఎండి.ఇలియాస్ ఖాన్,అంగోతు హతిరాం నాయక్, ఎండి.మగ్దుం పాషా,పెద్ది శ్రీనివాస గౌడ్,మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,ధనావాత్ బాలాజీ నాయక్, చిర్ర మల్లయ్య యాదవ్, కుందూరు వీరకోటి రెడ్డి,కుర్ర సేవా నాయక్, కట్టా మల్లేష్ గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, పెలపోలు తిరుపతమ్మ,పద్మశెట్టి కోటేశ్వర రావు,ఎండి.మజీద్, షహనాజ్ బేగం, ఎండి.షోయబ్, దైద సత్యం, చౌగాని బిక్షం గౌడ్, పోకల రాజు, కుర్ర చైతన్య,పాశం నరసింహా రెడ్డి, అమరావతి సైదులు, ఎర్రమల్ల దినేష్, పెండ్యాల పద్మ, కోదాటి రామా, పాశం హైమవతి,నల్లగంతుల నాగభూషణం, జేరిపోతుల రాములు గౌడ్, చలికంటి యాదగిరి, అంబటి వెంకట్ రెడ్డి, గంగుల బిక్షం యాదవ్, రామావత్ చంటి, వజ్రం, మర్రి అంజి బాబు, పాలరపు సత్యనారాయణ, రవీందర్ నాయక్, పోలు నాగార్జున, బండి వెంకటేశ్వర్లు, కొత్త మారెడ్డి, వల్లపట్ల వినోద్, కుర్ర శ్రీను నాయక్, ఎల్లుబెల్లి నాగరాజు, చిన్న నాయక్,సోము సైది రెడ్డి, బాల్ సత్యనారాయణ, రాయికింది సైదులు, రాబర్ట్, రామావత్ భిమ్ల నాయక్, పునాటి లక్ష్మీనారాయణ, పాచు నాయక్, ఎర్ర శ్రీను, ముని నాయక్, తిరుపతయ్య నాయుడు, భూక్య రాంబాబు, ఐల వెంకన్న, కోలా నాగరాజు, ఫణి కుమార్, కతోజు వినోద్ కుమార్, అయిలేని రామకృష్ణ,షేక్ ఫయాజ్, మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మాజీ వైస్ చైర్మన్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, సింగిల్ విండో చైర్మన్లు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, టౌన్ మరియు మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ మరియు వందలాది మంది గులాబీ శ్రేణులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రం లో అక్షర అభ్యసలు

కామారెడ్డి ,జూన్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని లింగాపూర్ గ్రామం లోని 9 ,11 వార్డ్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో బుధవారంఅంగన్వాడీ బాట నిర్వహించారు.దానిలో భాగంగా అంగన్వాడీ పిల్లల చేత అక్షరాభ్యాసం చే



యించారు,ఈకార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సి.హెచ్లక్ష్మి,సి.పద్మప్రియ ఉపాధ్యాయులు కె.ప్రభాకర్,ఎస్.స్రవంతి,వి.శరణ్య తో పాటు అంగన్వాడీటీచర్లువైద్య.ఉమారాణి,టి.పద్మ,జి.లలిత,ఆశ వర్కర్.జ్యోతి,ఆయా టి.లక్ష్మి తల్లులు పాల్గొన్నారు.

# మేరు కుల సంక్షేమమే లక్ష్యంగా సేవలు అందిస్తున్న మేరు కుల సేవా సంఘం

**-ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 17:(తెలంగాణ పత్రిక):-**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన ఉచిత మేరు కుల వధూవరుల పరిచయ వేదిక మరియు మేరు కార్పొరేషన్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ సన్మాన కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేరు కుల సేవా సంఘం చేపడుతున్న సామాజిక, ఆధ్యాత్మిక మరియు సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించారు..మేరు కులస్థుల ఐక్యత, అభ్యున్నతి కోసం సంఘం చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు చేయూతనందిస్తూ, యువతకు ఉపాధి, విద్యా అవకాశాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు.



మేరు కులస్థుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుల, మత భేదాలు లేకుండా సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఎంపిక చేసిన మేరు కార్పొరేషన్ చైర్మన్



సంగం వెంకటరాజం మేరు ని మరియు వైస్ చైర్మన్ మాడిశెట్టి లక్ష్మీనారాయణ మేరు నులి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, పెద్దలు, యువకులు, మహిళలు మరియు మేరు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా పనిచేసి ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడాలి

**-ప్రభుత్వ సలహాదారుషబ్బీర్ అలీ**

**కామారెడ్డి, జూన్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి పట్టణంలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పై నియోజకవర్గ స్థాయి శిక్షణ సదస్సు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేకంగా ముద్రించిన బుక్ లెట్ లు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు బిఎల్ఏలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దానిని కాపాడటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో కొనసాగుతున్నాడో లేదో పరిశీలించాలని సూచించారు. బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ఆయన, ముఖ్యంగా బీజేపీ వ్యతిరేక ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అదే సమయంలో బోగస్ ఓట్లను సృష్టించి ఎన్నికల్లో అనైతిక లబ్ధి పొందాలనే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇటువంటి ప్రయత్నాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమర్థంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మైనార్టీలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు మరియు ఇతర బలహీన వర్గాలకు చెందిన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిం



బడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి గ్రామంలో, ప్రతి బూత్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) చురుకుగా పనిచేస్తూ స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన యువతను కొత్త ఓటర్లుగా నమోదు చేయించి వారి ఓటు హక్కును కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్న షబ్బీర్ అలీ గారు. తాను గత 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి, గాంధీ కుటుంబానికి ఒక సాధారణ సైనికుడిలా సేవలందిస్తున్నానని చెప్పారు. రాజకీయ జీవితంలో ఎన్నో అవమానాలు, ఒత్తిడులు, ప్రలోభాలు ఎదురైనా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు సాగానని తెలిపారు. నలుగురు ముఖ్యమంత్రుల మంత్రివర్గాల్లో పనిచేసిన అనుభవం తనకు ఉందని, ఆ కాలమంతా కాంగ్రెస్ కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం కృషి చేశానని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో నేటి కార్యకర్తలు కూడా వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ఓటరు జాబితాల పరిశీలన అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తన పరిధిలోని ప్రతి కుటుంబాన్ని సంప్రదించి ఎవరి ఓటు కూడా తొలగిపోకుండా



చూడాలని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయవచ్చని తెలిపారు. ఈ శిక్షణ సదస్సులో మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఐరన్ సందీప్, మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాజా గౌడ్, రమేష్ గౌడ్, నౌసిలాల్ , పాతరాజు, ఆశ బోయిన శ్రీనివాస్, అంకం కృష్ణారావు, మాజీ మండల అధ్యక్షులు, పండ్ల రాజు ,భీమ్ రెడ్డి, యాదవ రెడ్డి, సుతారీ రమేష్, అనంతరెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సుదర్శన్, గోనె శ్రీనివాస్, రాజ సెల్ జిల్లా అధ్యక్షులు భూమని బాలరాజ్ ఎస్టీ సెల్, రెడ్డి నాయక్, బీసీ సెల్, పుట్నాల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కారంగుల అశోక్ రెడ్డి, నిమ్మ మోహన్ రెడ్డి, తిరుమల గౌడ్, శ్యామ్ రెడ్డి, వైద్య కృష్ణ రావు, ఆనంద్ రావు, పున్న రాజేశ్వర్, చాట్ల రాజేశ్వర్, మసూద్ అలీ, కన్నయ్య, మాజీ కౌన్సిలర్ లు బుజ్జి, కౌన్సిలర్లు, లడ్డు, అంజద్, మాజీద్, వాజిద్, కళ్లెం సత్యం , గ్యార సాయిలు, రామ్మోహన్, యూనిస్, పేరు, ముబషీర్, అలీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీసీసీ ప్రతినిధులు, బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మునగ ఉత్పత్తులతో ఆరోగ్య విప్లవానికి శ్రీకారం

**-ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా యువ పారిశ్రామికవేత్త నిఖిల్ కంధూరి వినూత్న ప్రయత్నం**

**కామారెడ్డి, జూన్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి పట్టణానికి చెందిన సీపీఎం నాయకులు చంద్రశేఖర్ కుమారుడు నిఖిల్ కంధూరి హోటల్ మేనేజ్‌మెంట్‌లో పట్టా పొంది, అనంతరం ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మాస్టర్స్ పూర్తి చేశారు. విద్యాభ్యాసం అనంతరం అంతర్జాతీయ క్రూయిజ్ లైన్స్‌లో ఉద్యోగం చేసి విలువైన అనుభవాన్ని సంపాదించారు. విదేశాల్లో పనిచేసిన సమయంలో ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తుల ప్రాధాన్యతను గుర్తించిన ఆయన, ఆ అనుభవాన్ని ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే విధంగా మలచాలనే సంకల్పంతో స్వదేశానికి వచ్చి "నిఖిల్ డీహైడ్రేటెడ్ ఫుడ్స్" ఆధ్వర్యంలో "కంధూరీస్ ఫామ్ ప్రొడక్ట్స్"సంస్థను ప్రారంభించారు. ఈ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై శు భాకాంక్షలు తెలిపారు. పరిశ్రమల శాఖ జనరల్



మేనేజర్ శ్రీ లాలు నాయక్ సంస్థను ప్రారంభించి, యువత స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని సూచించారు, రచన మేడం ప్రాజెక్టు సక్సెస్ కావడానికి పూర్తి సహకారాన్ని అందించారులి. ప్రస్తుతం ప్రజలు ఫాస్ట్ ఫుడ్ మరియు ప్రాసెస్డ్ ఆహారాల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్న నేపథ్యంలో ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా మునగ ఆధారిత ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నిఖిల్ కంధూరి తెలిపారు. మునగలో సమృద్ధిగా ఉండే విటమిన్లు, ఖనిజ లవణాలు, ప్రోటీన్లు, యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంపొందించడంతో పాటు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయని పేర్కొన్నారు. ఈ సంస్థ ద్వారా మునగ ఆకు పౌడర్, మునగ ఆకు పప్పుల పొడి మిక్స్, మునగ ఆకు కారం పొడి మిక్స్ వంటి ఆరోగ్యకర ఉత్పత్తులను ప్రజలకు అందిస్తున్నారు. ,ఫ్రమ్ అవర్ ఫారం టు యువర్ ఫ్యామిలీ, యువర్ ఫ్యామిలీ, అనే నినాదంతో నాణ్యమైన, సహజసిద్ధమైన ఆహార ఉత్పత్తులను ప్రతి ఇంటికి చేరవేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ప్రజల్లో పెంపొందించడం, రోగనిరోధక శక్తిని పెంచే సహజ ఉత్పత్తులను అందించడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం తమ భవిష్యత్ లక్ష్యాలని నిఖిల్ కంధూరి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు నిఖిల్ కంధూరికి శుభాకాంక్షలు తెలియజేసి, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ స్వస్థలంలో ఆరోగ్యకర ఆహార ఉత్పత్తుల పరిశ్రమను స్థాపించడం అభినందనీయమని కొనియాడారు.

# యువతకు మెరుగైన సాంకేతిక విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి, జూన్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డిజిల్లాలో యువతకు మెరుగైన సాంకేతిక విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఐటీఐ, తాడ్వాయిలో అందుబాటులో ఉన్న అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ కోర్సుల ప్రవేశాల పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఎస్‌సీ (10వ తరగతి) ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఏటీసీ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులని తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ, తాడ్వాయిలో మొత్తం ఆరు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఈ కోర్సులు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను 2026 జూన్ 30వ తేదీలోపు సమర్పించాలని సూచించారు. ప్రవేశాలు, కోర్సుల వివరాల కోసం ప్రభుత్వ ఐటీఐ, తాడ్వాయి కార్యాలయాన్ని



# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు కొనసాగిస్తాం

**-ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**




**చండూరు, తెలంగాణ పత్రిక జూన్ 17**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ కామ్రేడ్ నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు సంబంధించిన వివిధ సమస్యలు, ప్రభుత్వ విధానాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. పార్టీ శ్రేణులు ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రేయసి తో గొడవపడి, చనిపోతానని బెదిరించి

**-యువకుడు అదృశ్యం .**

**రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 17 తెలంగాణ పత్రిక.**



ఓ కంపెనీలో తనతో పాటు ఉద్యోగం చేస్తున్న యువతీతో రెండు సంవత్సరాలుగా ప్రేమాయణం నడిపించి రెండు రోజుల క్రితం తనతో గొడవపడి చనిపోతానని బెదిరించి ఆపై అతడు అదృశ్యమైన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్ పరిధిలో చాక్లెట్ కంపెనీలో పని చేస్తున్న జీడిమెట్ల కు చెందిన దోసాడ రాహుల్ గన్స్ మీద గుడలో ఉంటూ తిమ్మాపూర్ లో ఉన్న ఓ కంపెనీలో ఉద్యోగానికి వెళ్లేవాడు అదే కంపెనీలో పనిచేస్తున్న యువతితో గత రెండు సంవత్సరాలుగా ప్రేమాయణం కొనసాగిస్తుండగా గత రెండు రోజుల క్రితం ఆమెతో గొడవపడి చనిపోతానని బెదిరించి అదృశ్యమయ్యాడు. రాహుల్ కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.

# గంజాయి సేవిస్తున్న ఇరువురి అరెస్ట్



**కామారెడ్డి ,జూన్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో గంజాయి సేవిస్తున్నారని సమాచారం మేరకు ఎస్సై సాయి కృష్ణ సిబ్బందితో కలిసితనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభ్యమయింది అనంతరం వారిని విచారించగా పలు వివరాలు వెల్లి లోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణి

**-కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**

**కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 17**



కోటగిరి మండల కేంద్రంలోని కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు బిజెపి మండల అధ్యక్షుడు వేముల నవీన్ చేతులమీదుగా క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో యువ క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. యువతను క్రీడల్లో రాణించాలని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నవీన్ హరికృష్ణ కోనేరు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాకాల సాయిలు సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ చేనేత సహకార సంఘం డైరెక్టర్ గా నామినేషన్ వేసిన ఐరెన్ నరసయ్య



కామారెడ్డి ,జూన్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా లో జరిగే చేనేత సహకార సంఘాల ఎన్నికలలో భాగంగా దోమకొండ చేనేత సహకార సంఘం డైరెక్టర్ పదవులకు బుధవారం స్థానిక సర్పంచ్ ఐరేని నరసయ్య, బత్తిని సిద్ధ రాములు, అంది నాగభూషణం, బాలే సురేందర్, గర్దాస్ గంగారాములు, కూర్చొని జగదీష్, బొమ్మెర జమున, కోట సదానంద, కైరం కొండ శ్రీనివాస్, బి సంతోష్ కుమార్ లు నామినేషన్లు వేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్ర జలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి.

## జిల్లా కలెక్టర్ అనురా గ్ జయంతి



యాదాద్రి భువనగిరి తెలంగాణ పత్రిక జూన్ 17

భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్ర భుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో ఆబా రిజిస్ట్రేషన్ చేసే విధానాన్ని స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులనుతెలుసు కున్నారు.మన యాదాద్రి భువనగి రి జిల్లా మోడల్ జిల్లాగా ఎంపిక చేసినందుకు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో భాగముగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఎకౌంటు లో నమోదు సంఖ్య పెంచమని ఆదేశించడం జరిగింది. ఆసుపత్రిలో శానిటేషన్,బ్లడ్ బ్యాంకు,నవజాత శిశువు ప్రత్యేక సంరక్షణలో అందిస్తున్న సేవలగు రించి,బాలింత తల్లులకు,పిల్లలకు అందుతున్న సేవలు,ల్యాబ్ లో అందిస్తున్న పరీక్షల వివరాలు,టీ హబ్ లో అందుతున్న సేవల వివ రాలను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. ఆసుపత్రిలో పనిచేయుచున్న ఉ ద్యోగుల,ల్యాబ్ టెక్నీషియన్స్ భర్తీ చేయుటకు అవకాశాలు గురించి తెలుసుకున్నారు. ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమా వేశం నిర్వహించుటకు తేదీని నిర్ణ యించుమని ఆదేశాలు ఇవ్వడ మైనది . ఆసుపత్రిలో డాక్టర్లు,సిబ్బంది స మయానికి వస్తున్నారా అడిగి తె లుసుకున్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అం దించాలన్నారు.ప్రతి రోజు ఇన్ పే షెంట్,ఔట్ పేషంట్ ఎంతమంది పేషంట్లు వస్తున్నారని అడిగి తెలు సుకున్నారు.ఆసుపత్రిలో ఉన్న వార్డులను పరిశీలించారు.వార్డు లో చికిత్స పొందుతున్న పేషెంట్ల ను వారికి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఎన్ని డెలివరీలు జరుగు తున్నాయని అడిగి తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా సిబ్బంది కృషి చేయాలన్నారు.ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడా లన్నారు.

# రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల కి మెమోరండం సమర్పించినకిసాన్ మోర్చా నాయకులు



యాదాద్రి భువనగిరితెలంగాణ పత్రిక జూన్ 17

తెలంగాణ రైతుల విషయంలో ఫసల్ బీమా అమలు చేయాలని వెంటనే రైతాంగ సమస్యలు పరి ష్కరించాలని కోరుతూ రాష్ట్ర గవ ర్నర్ కుతెలంగాణ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శివ ప్రతాప్ శుక్ల కి మెమోరండం సమర్పించడం జరిగింది. వారు రాష్ట్ర ప్రభుత్వానికి సూచన లు సలాలిచ్చి అమలు చేసే ప్రయ త్నం చేస్తాను హామీ ఇవ్వడం జరి గింది. ఈ కార్యక్రమంలో భారతీయ జన తా పార్టీ కిసాన్ మోర్చా నాయకు లు పాల్గొన్నారు.

# మారిపోతున్నమనిషి ,నిజాలను తెలుసుకోలేక పోతున్నాడు

-లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి, జూన్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మన ఆరోగ్యం కోసం వీటిని అనుసరించాలి, బాధ్యతవహించాలి.మనం మర్చిపోయిన లెక్క ఊపిరి లెక్క ఒక మనిషి ఏడాదికి 740 కిలోల ఆ క్సిజన్ పీలుస్తాడు. దాన్ని 7 పెద్ద చెట్లు ఉత్పత్తిచేస్తా యి. నీవయసు40అయి తే 280 చెట్ల ఋణం ఉం ది. ఎన్ని తీర్చావు,కనీసం ఒక్క చెట్టు అయిన పెట్టావా,ఒక చెట్టు అన్న సంరక్షించవా,బాధ్యత కుదూరంగా ఉన్నావు.నీళ్ల లెక్కఒక బియ్యం గింజ పండాలంటే 5 లీటర్ల నీళ్లు కావాలి. ఒక ప్లాస్టిక్ బాటిల్ కుళ్లిపోవాలంటే 450 ఏళ్లు పడుతుంది. మనం తినేదిఎక్కువ, తిరిగి ఇచ్చేది తక్కువ. ఈ లె క్కతేడావల్లేకరువు. ప్లాస్టిక్ నియోగంతగ్గించమా, చదువుకున్న వారికి కూడా స్పృహకుదూరంగాఉన్నా రు. మట్టి లెక్క ఒక అంగు ళం సారవంతమైన మట్టి తయారవ్వాలంటే ప్రకృతి కి 500 ఏళ్లు పడుతుంది. మనం రసాయనం పోసి దాన్ని 5 నిమిషాల్లో చంపే స్తున్నాం. మట్టి చావు అంటే మన ఆహారానికి చావు. రసాయనఎరువులు వాడకం తక్కువ చెయ్యాలి సేంద్రియ ఏరు వులువినియోగించాలి. పిల్లలకు మట్టి విలువ తెలు కొనిమలుసుకోవాలి. శరీరం లెక్కయోగా చేస్తూ వి షపు గాలిని పీల్చడం ఎ లా ఉంటుందో తెలుసా చిల్లుపడ్డ బిందెలో నీళ్లు నింపినట్టు. ముందు గాలి శుభ్రం కావాలి. గాలి శు భ్రం కావాలంటే చెట్టు ఉం డాలి. అలంకారవస్తువులు, గృహ వినియోగం వ స్తువులు కట్టెతో వినియో గంతగ్గించిప్రత్యామ్నాయ వస్తువులువాడాలి.వదిలేయాల్సినవిమూడు.ముఖ్యమైన విఅవసరం లేని ప్లాస్టిక్ -కూరగాయలకు వేరు కవర్, పాలకు వేరు కవర్ వద్దు. ఒక గుడ్డ సం చీ చాలు. వీటిని అనుస రించుట లో అలసత్వం వద్దు,బాధ్యత తప్పనిసరి అవసరం లేని ప్రయాణం 2 కి.మీ. లోపు అయితే న డవండి.కాలుష్యంతగ్గుతుంది, కాళ్లకు బలం. హృదయ ఆరోగ్యం కు బలం,ఆరోగ్యమే మహా భాగ్యం అనే స్పృహ ను పెంచుకోవాలి. అవసరం లేని ఆహారం, ప్యాకెట్ ఫుడ్, మైదా, కూల్ డ్రింక్. ఇవి నీ శరీరానికిచెత్త,భూమికి చెత్త అయిన నే టి తరం వాటి పై వెం పర్లు అడుతూన్నరు. వాటిని తగ్గించక పోతే ఒబేసిటీ తో కొవ్వు,కోలాస్ట్రోల్ సమస్యల తో దీర్ఘకాలిక వ్యాధులువస్తాయి. పట్టుకోవాల్సినవి మూడుఒక చెట్టు బాధ్యత ఇంటి ద గ్గరో, బడి దగ్గరో ఒకచెట్టు ను దత్తత తీసుకో. అది చనిపోయే వరకు నీ బిడ్డే అని మర్చిపోకుఒక నీటి బొట్టు పొదుపు పంపు కిం ద బకెట్ పెట్టు,బ్రష్ చేసే టప్పుడు నీళ్లు కట్టేయ్. చిన్న పొదుపే, పెద్ద ఫలి తం. నిత్యం వింటాం ఆచరణ లో వెనుకబడిపోతాం. ఆరంభశురత్వంవద్దు, అనుసరి ద్దాంఒక మట్టి పని, వారా నికి ఒక్కసారి కూరగాయ ల వ్యర్థాలు కంపోస్ట్ చే యి. చెత్త కాదు,అదిమట్టి కిబలం. గుర్తుంచుకో, పర్యావరణం అంటే దూ రంగా ఉన్న అడవి కాదు. నువ్వు కూర్చున్న నేల.ను వ్వు పీల్చే గాలి. నువ్వు తాగే నీళ్లు. వీటినికాపాడు కుంటేచాలు,భవిష్యత్తు సు రక్షితం.పుట్టినరోజు కొత్త నిర్వచనంకేక్ కట్ చేయి, కానీ అదే రోజు నీ వయ సు అన్ని మొక్కలు నా టు. 40వ పుట్టినరోజా? 40మొక్కలు.అదేనిజమైన వేడుక.ఈ భూమి మ నకు ఆస్తి కాదు. మన పి ల్లల నమ్మకం. ఆ నమ్మ కాన్నివమ్ముచేయకూడదు. వివేకానంద చెప్పి న ట్లు లే మేలుకోఒక్క అడు గువేయి.ఒక్కమొక్కనాటు.రేపటి తరం ఊపిరి నీ నా చేతిలోనే ఉంది.రేపటి గురించి ఆలోచించు, వర్త మానం భవిష్యత్తు కు పునాది.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి కేటాయింపు

-డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

కామారెడ్డి, జూన్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా చరిత్రలో తొలిసారిగా 140 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి శాశ్వత జిల్లా కార్యాలయ భవనం నిర్మాణానికి మార్గం సుగమమైంది. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం అడ్లూర్ శివారులో సర్వే నెం. 527/42/1/2లో ఒక ఎకరం ప్రభుత్వ భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందాన్ని నింపింది. ఈ భూమి కేటాయింపులో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు , జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అందించిన సహకారం, మద్దతు ఎంతో కీలకమని కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీకి శాశ్వత కార్యాలయం కల్పించాలనే సంకల్పంతో ముందుకు



వచ్చిన ఇద్దరు ఎమ్మెల్యేలకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఇప్పటి వరకు సొంత కార్యాలయం లేకపోవడంతో, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పలుమార్లు చర్చించి భూమి కేటాయింపును సాధించినట్లు మల్లికార్జున్ తొలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీకి శాశ్వత వేదిక కల్పించాలనే లక్ష్యంతో డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ నిరంతరం చేసిన కృషి, పట్టుదల ఫలితంగానే ఈ భూమి కేటాయింపు సాధ్యమైందని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మదన్ మోహన్ రావు, తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జిల్లా స్థాయిలో బలమైన సంస్థాగత నిర్మాణం అవసరమని, జిల్లా కార్యాలయ భవనం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. “కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శాశ్వత వేదిక, ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్ర బిందువుగా నిలిచే జిల్లా కార్యాలయ నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుంది. ఇది జిల్లా కాంగ్రెస్ కుటుంబానికి చారిత్రాత్మక ఘట్టం” అని డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ బాలాజీ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

-ముఖ్య అతిథులుగా పాల్గొన్న పోచారం...

పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 17.

పోతంగల్ మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ ఆలయ ఏక వింశ 21వ వార్షికోత్సవాలను ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్రెడ్డి హాజరై ప్రత్యేక పూజాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగవంతుని ప్రేరణ అనేది ఒకరి కోసం చేసేది కాదు లోక కళ్యాణ కోసం ప్రజల కోసం చేసేదే కళ్యాణమని పేర్కొన్నారు. భగవంతుని ఆశీర్వాదంతోనే ప్రపంచ



ంలోని ప్రతి జీవులు జీవరాసులు సంచరిస్తు న్నాయ న్నారు. గుళ్ళు, గోపురాలు,మసీదులు కట్టుకోవడం వలన ప్రజలు భక్తి మార్గంలో నడుస్తూ ఒకరిని ఒకరు గౌరవించుకోవడం జరుగుతుందన్నారు. ఆలయాలలో హోమం పూజలు చేయడంతో వర్షాలు అధికంగా పడి పంటలు అధికంగా పండుతూ రైతులకు లాభాలను అందించడం జరుగుతుందన్నారు మంత్రు మంత్రపుష్పము పూజ ఆహ్వానము మంత్ర భూషణం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహించిరన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థాని క సర్పంచ్ సంధ్య హన్మండ్లు కోటగిరి మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు బర్ల మధుకర్, మాజీ సర్పంచ్ వర్ని శంకర్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిరాజ్ ఉద్దీన్, జుబేర్ రమేష్,కమిటీ సభ్యులు బచ్చు రమేష్ గుప్తా హనుమాన్లు, కాషాగౌడ్, మోహన్, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిగా గైని శ్రీనివాస్ గౌడ్ కు ఘన సన్మానం

కామారెడ్డి ,జూన్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజవర్గంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు బి. వసంత ఆధ్వర్యంలో బుధవారం, కామారెడ్డి టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా గైని శ్రీనివాస్ గౌడ్, ను కామారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, ఎదురుగట్ల సంపత్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత నియమించిన సందర్భంగా జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వసంత ఆధ్వర్యంలో ఘనంగా పూలే బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు.



ఈ నెల 19 నా జరిగే టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగ జెండా ఆవిష్కరణ కోసం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించిన కామారెడ్డి నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గైని శ్రీనివాస్ గౌడ్. మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రక్షణ సేన రాష్ట్ర నాయకులు వేముల బలరాం, టిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు బి. వసంత, జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు శమంత, జిల్లా మహిళా నాయకురాలు, అఫ్రీన్, షేక్ జాయిన్ ఆఫ్ జైనబ్, రాధా,క్రిస్టియన్ జిల్లా అధ్యక్షులు డానియల్, టిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా యువజన విభాగం నాయకులు జొన్నల రాము గంగాధర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్లేట్లు, పెన్సిళ్ల పంపిణీ

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూన్ 17.

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ ఇందిరానగర్‌లో ఉన్న ఎం.పి.పి. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, స్లేట్లు మరియు పెన్సిళ్లను కట్ల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం వారి



చదువుకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి విద్యా సహాయ కార్యక్రమాలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థులకు పుస్తకాలు, ఇతర విద్యా పరికరాలు అందించడం వారి



విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నర్సింగ్ రావు, చంద్ర మౌళి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# అసభ్యకర పోస్టులు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

-రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ విజయలక్ష్మి కి ఫిర్యాదు చేసిన కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఇందుప్రియ

కామారెడ్డి, జూన్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తనపై సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టులు ప్రచారం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ కోరారు. ఈ మేరకు హైదరాబాద్ లో రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ గద్వాల విజయలక్ష్మికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈనెల 12వ తేదీ తెల్లవారుజామున సుమారు రెండు గంటలకు 'కామారెడ్డి డిస్ట్రిక్ట్ ఫేస్‌బుక్' పేజీలో షేక్ ముక్తార్ అనే వ్యక్తి తనను లక్ష్యంగా చేసుకుని పోస్టులు పెడుతున్నారన్నారు. అసభ్యకరమైన, అవమాన కరమైన, లైంగిక భావాలతో కూడిన పోస్టును అప్‌లోడ్ చేశాడని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆ పోస్టులో తన పరువుకు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారని, ఇతర సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తనను సామాజికంగా కించపర్చే ఉద్దేశంతో ప్రచారం జరుగుతోందని ఇందుప్రియ ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో తనకున్న గౌరవం, రాజకీయ, సామాజిక రంగాల్లో ఎదుగుదలను సహించలేక మహమ్మద్ ఇషాక్ షేరు, అంజద్, పర్వేజ్ హైమద్, చాట్ల రాజేశ్వర్, గుడుగుల శ్రీనివాస్, ఇర్ఫాన్, కైఫ్, సుచితాన్ రెడ్డి, కొప్పుల మహేష్ రెడ్డి తదితరులు ఉద్దేశపూర్వకంగా తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ పోస్టులు మత విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉండడంతో పాటు మహిళలపై బెదిరింపులకు పాల్పడుతున్నారని కమిషన్ ఛైర్పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు.

# పోక్సో & హత్య కేసులో సంచలన తీర్పు

-నిందితుడుకి పోక్సో కేసులో 20 సం. జైలు శిక్ష,హత్య కేసులో జీవిత ఖైదు..
-పోలీసు-ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు రుస శిక్షలు.
-నిందుతుడికి శిక్ష పడటంలో కృషి చేసిన ధికారులను , పిపి,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 17, తెలంగాణ పత్రిక



చందుర్తి,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో నమోదైన రెండు కేసుల్లో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన పోక్సో కేసుతో పాటు,అదే బాలిక హత్య కేసులో నిందితుడికి పోక్సో కేసులో 20 సం.హత్య కేసులో జీవిత ఖైదు విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ బుధవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.

**కేసుల వివరాలు..**

కోడిమ్యాల్ మండలం శ్రీరాములపల్లి గ్రామనికి చెందిన బండపల్లి నవీన్ అనే వ్యక్తి చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను లైంగికా వేధింపులకి గురి చేసిన విషయంలో బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అప్పటి వేములవాడ డిఎస్పీ వెంకటరమణ దర్యాప్తు అనంతరం నిందితుడినీ రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేసారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైన అదే మైనర్ బాలిక హత్య కేసులో బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు అప్పటి వేములవాడటౌన్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ కోడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామనికి చెందిన బండపల్లి నవీన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడి రిమాండ్ చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది.

**కోర్టు తీర్పు..**

కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో చందుర్తి,వేములవాడ కోర్టు కానిస్టేబుల్స్ లతీఫ్, మహేందర్ , కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించగా,శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలు పరిశీలీశీచిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన బండపల్లి నవీన్ కి పోక్సో కేసులో 20 సంవత్సరాలు జైలు శిక్ష,రూ. 7000 జరిమాన , హత్య కేసులో జీవిత ఖైదు రూ.5000/- విధించారు.సమాజంలో నేరం చెసిన వారు ఎవరు కుడా శిక్షల నుండి తప్పించుకోలేరని, శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని,పోలీసులు,ప్రాసిక్యూషన్ వారు వ్యహాత్మకంగా న్యాయ నిరూపణ,న్యాయ విచారణ జరిపి శిక్షలు పడేల చెస్తారని సూచించారు.ఈకేసులలో పకడ్బంధిగా దర్యాప్తు జరిపి నిందితుడికి శిక్ష పడేలా కృషి చెసిన పోక్సో కేసులో అప్పటి విచారణ అధికారి డిఎస్పీ వెంకటరమణ,ప్రస్తుత డిఎస్పీ శ్రీనివాసులు,ఎస్.ఐ రమేష్,హత్య కేసులో అప్పటి విచారణ అధికారి ఇన్స్పెక్టర్ వెంకటేష్, ప్రస్తుత ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్,కోర్టు మానిటరిశీగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు,కోర్టు కానిస్టేబుల్స్ మహేందర్, లతీఫ్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను జిల్లా ఎస్పీ అభినందిచారు.మైనర్లపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని,ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి





-జిల్లా ఇంఛార్జి మంత్రికి సిద్ధన్నపేట కాంగ్రెస్ నాయకుల వినతి పత్రం

నంగునూరు, జూన్ 17(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ కాంగ్రెస్ నాయకులు జిల్లా ఇంఛార్జి మంత్రి వివేక్ వెంకట స్వామికి వినతి పత్రం అందించారు. మంగళవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్లో సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిద్ధన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంగారి నర్సింలు, యువజన కాంగ్రెస్ నాయకుడు పంగ రాజశేఖర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, వార్డు సభ్యుడు కందికట్ల రాజు, నాయకుడు ఆదిమూలం మహేశ్ హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంఛార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిద్ధన్నపేట కాంగ్రెసు నాయకులు తమ గ్రామ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సిద్ధన్నపేట గ్రామం అభివృద్ధిలో వెనుకబడి ఉన్నదని, గ్రామంలో మురికి కాలువలు తవ్వించాలని, గ్రామ మినీ వేడుక మందిరం నిర్మించాలని, మంచి నీటి ఎద్దడి నివారణకు ఆరు బోర్లు మంజూరు చేయాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా ఇంఛార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి సహకారంతో తమ గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రోడ్డు నిర్మాణానికి మోక్షం ఎప్పుడు?

-సెంట్రల్ లైటింగ్ సిస్టంతో డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి
-జిల్లా సీపీఎం పార్టీ డిమాండ్
-పాలకుల నిర్లక్ష్యం వాహనదారులకు శాపంగా మారింది

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 17, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నుంచి లక్ష్మీపురం రోడ్డు మీదుగా అయ్యోరుపల్లి, రామన్నపేట, రత్నంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని జిల్లా సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలు, వాహనదారులు, రైతులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, ప్రమాదాలు తగ్గడంతో పాటు ప్రయాణం సులభతరం అవుతుందని పార్టీ పేర్కొంది. సెంట్రల్ లైటింగ్ సిస్టంతో ఆధునిక ప్రమాణాలతో రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కోరింది. గతంలో కూడా ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పత్రికల ద్వారా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని జిల్లా సీపీఎం పార్టీ విమర్శించింది. ఇప్పటికైనా వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవ తీసుకుని రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గురజాల శ్రీధర్ తెలిపారు.

## పాత లింగాల చెరువు కట్టను పరిశీలించిన కోరం కనకయ్య,ఇరిగేషన్ ఎస్ఇ శ్రీనివాసరెడ్డి

-2.16 కోట్ల రూపాయల తో శాశ్వత మరమ్మతులకు అధికారులకు ఆదేశం ...



తెలంగాణ పత్రిక జూన్ 17 ఖమ్మం

కామేపల్లి మండలం పాత లింగాల చెరువు కట్ట గత సంవత్సరపు తుఫాన్ ప్రభావం వలన చెరువు కట్టకు గండ్లు పడి తెగిపోవడం వలన గత సంవత్సరం దానికి తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేపట్టడం జరిగింది. ఈ దశలో రాబోయే వానాకాలం సీజన్లో మళ్లీ చెరువు కట్ట తెగకుండా పూర్తిస్థాయిలో, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో 2.16 కోట్లతో శాశ్వత మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇరిగేషన్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట్ రామ్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య లతో చెరువు కట్టను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అధికారులను ఆదేశించారు. తెలంగాణ రైతాంగాన్ని వ్యవసాయాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలతో పాటు సాగునీటి సౌకర్యం కల్పించాలని అనేక అభివృద్ధి పథకాలను ప్రోత్సహిస్తున్నారని, దానిలో భాగంగా పాత లింగాల చెరువు కట్ట శాశ్వత పరిష్కారం కొరకు 8 మీటర్లు వెడల్పు 15 మీటర్లు లోతుతో పూర్తి కాంక్రీట్ నిర్మాణంతో మరమ్మతులు చేపట్టడం జరగనున్నదని, నాలుగైదు రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ జరుగుతుందని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. పాత లింగాల చెరువు కట్టకు శాశ్వత మరమ్మతులు చేపడుతున్నందుకు రైతులు హర్షం ప్రకటించి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్,డి ఈ భానుమూర్తి, ఏ ఈ శ్యాం కుమార్, సర్పంచ్ ఇట్ట శ్రీను, కిన్నెర సుజాత యడ్లపల్లి బాబు, పండగ కోటి బుచ్చయ్య, జూపూడి గోపాలరావు బైరెడ్డి యుగంధర్ రెడ్డి, లక్ష్మయ్య రమేష్ శ్రీను, రాయల లక్ష్మయ్య రాయల పెద్ద వెంకన్న, గింజల నర్సిరెడ్డి, జగన్నాథ రెడ్డి, భావ్ సింగ్, మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇల్లు ఇచ్చారు

### కట్టుకుంటే బిల్లు ఇవ్వటం లేదు.. ఇదెక్కడి న్యాయం

-కడు పేదరికి న్యాయం జరిగేనా..
-అధికారుల నిర్లక్ష్యంతో పేదవాడు నానా అవస్థలు....
-అధికారులు చుట్టూ బిల్లు కోసం ప్రదక్షిణలు..
-ప్రభుత్వ లక్ష్యానికి బాటలు వేయాల్సింది పోయి పేదవారికి ఇబ్బందులు పెడతారా...?
-కలెక్టర్ సార్ ఒకసారి దీనిపై దృష్టి సారించండి ఆ కుటుంబానికి న్యాయం చేయండి..

తెలంగాణ పత్రిక జూన్ 17 ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ నిరుపేద ఆదివాసి కుటుంబం ఇందిరమ్మ ఇంటి బిల్లుల కోసం ఎదురుచూస్తోంది. ప్రభుత్వం కేటాయించిన ఇంటి నిర్మాణంలో బేస్ మట్టం పనులు పూర్తి చేసినప్పటికీ, ఇప్పటి వరకు బిల్లు విడుదల కాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమతో పాటు ఇళ్లు మంజూరైన ఇతర లబ్ధిదారులకు బిల్లులు వచ్చినా, తమకు మాత్రం అందలేదని వాపోతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం మల్లారం గ్రామానికి చెందిన ఆదివాసి కుటుంబం... ఈసం మీన, ఆమె భర్త విజయ్ కుమార్ కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఇంటి నిర్మాణంలో భాగంగా బేస్ మట్టం పనులను పూర్తి చేసినప్పటికీ, అందుకు సంబంధించిన బిల్లు ఇప్పటి వరకు విడుదల కాలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమతో పాటు ఇళ్లు మంజూరైన ఇతర లబ్ధిదారులకు ఇప్పటికేబిల్లులువిడుదలయ్యాయని,అయితే తమకు మాత్రం ఎలాంటి సమాచారం లేకుండా బిల్లు పెండింగ్‌లో ఉండిపోయిందని వారు చెబుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన తమ కుటుంబం అప్పులు చేసి ఇంటి పనులు పూర్తి చేసిందని, ఇప్పుడు బిల్లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. ఈ విషయంపై అధికారులు, జిల్లా యంత్రాంగం స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లును వెంటనే విడుదల చేసి, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈసం మీన లబ్ధిదారురాలమాతో పాటు ఇళ్లు మంజూరైన అందరికీ బిల్లులు వచ్చాయి. కానీ మా ఇంటి బేస్ మట్టం పనులు పూర్తయినా ఇప్పటి వరకు బిల్లు రాలేదు. ప్రభుత్వం, అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి.ఇందిరమ్మ ఇల్లు మంజూరైనా, బిల్లు విడుదల కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ఈ ఆదివాసి కుటుంబానికి అధికారులు ఎప్పుడు న్యాయం చేస్తారన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## మున్నూరు కాపు ట్రస్ట్ భవనానికి ఐదు కోట్లు

### ప్రకటించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమరావు పటేల్ అధ్యక్షతన బుధవారం రవీంద్ర భారతిలో., మున్నూరు కాపు ముద్దు బిడ్డలకు సన్మాన మహోత్సవ సభ ఘనంగా జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యుడు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు గా వి హనుమంతరావు, మున్నూరు కార్పొరేషన్ కార్పొరేషన్ చైర్మన్ గా బొమ్మ శ్రీరామ్ వెంకన్న , వైస్ చైర్మన్ గా అల్లం భాస్కర్ లు ప్రభుత్వం చైన్ నియమించబడిన నేపథ్యంలో... వారిని, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఘనంగా సన్మానించింది. ఈ సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, మున్నూరు కాపు ముఖ్యులు., ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, మున్నూరు కాపు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గాలి అనిల్ కుమార్, రమేష్ హజారి, సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, కోశాధికారి కాచం సత్యనారాయణ, కార్యక్రమ నిర్వాహకులు మంగళహారపు లక్ష్మణ్, ఇస్పాంపల్లి వెంకన్న,రుద్ర సంతోష్.. చిట్ల సత్యనారాయణ, ఈ వి శ్రీనివాస్,మిద్దెల జితేందరు, కే యస్ ఆనంద్ సహా సన్మాన గ్రహీతలు , రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి కార్యవర్గ సభ్యులు, కాపు నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు మాట్లాడుతూ,.. బీసీల అభ్యున్నతికి తమ పార్టీ కట్టుబడి ఉన్నదని తెలిపారు. విద్య ద్వారానే బడుగు బలహీన వర్గాల జీవితాల్లో సంపూర్ణత సాధిస్తామని వి.హెచ్ అన్నారు. ఆధిపత్య అగ్రవర్ణాలను ఎదిరించడానికి మహాత్మ జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా వి.హెచ్ వివరించారు. నేటి కాలంలో అదే స్ఫూర్తితో బీసీ కులాలకు చెందిన పిల్లలు చదువుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో విద్యా వైద్యం ప్రతీరంగంలో ఉన్నత స్థాయి కి ఎదగాలన్నారు బీసీల హక్కుల కోసం ఎవరితో అయినా భయపడకుండా పోరాడుతామని, పార్టీలకు అతీతంగా మున్నూరు కాపులు ఒకే తాటిపై పైకి రావాలని విహెచ్ అన్నారు. మున్నూరు కాపు ట్రస్ట్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా చొరవ తీసుకోవాలని, భవన నిర్మాణంలో ఉన్న నేపథ్యంలో నిధులు తక్షణమే విడుదల చేసేలా ముఖ్యమంత్రితో మాట్లాడి చర్యలు తీసుకోవాలని విహెచ్ ఈ సందర్భంగా మంత్రి కొన్న ప్రభాకర్కు సూచించారు. కాగా.. అనేక పోరాటాల ఫలితంగా మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల., ప్రభుత్వానికి మున్నూరు కాపు సమాజం తరఫున హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నామని మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తెలిపారు. తన తండ్రి బొమ్మ వెంకన్న గారి రాజకీయాల స్ఫూర్తితో మంత్రి పోన్నం ప్రభాకర్ అటు బీసీలు ఇటు మున్నూరు కాపుల సంక్షేమానికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. మున్నూరు కాపు ట్రస్ట్ భవనానికి నిధులు కేటాయించడంతోపాటు కార్పొరేషన్ కు నిధులు కేటాయించి కులాభివృద్ధికి సహకరించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం వారి హక్కుల సాధన కోసం,, మున్నూరు కాపుల సంక్షేమ కోసం విహెచ్ చేసిన సేవలను కృషిని పలువురు వక్తలు కొనియాడారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున మున్నూరు కాపు సంఘాల నాయకులు ప్రజలు రవీంద్రభారతిలో జరిగిన సన్మాన మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## సుడా చైర్మన్, కలెక్టర్ తో మర్యాదపూర్వక భేటీ



తెలంగాణ పత్రిక జూన్ 17 ఖమ్మం

మంగళవారం ఖమ్మం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌ను సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుడా పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్‌కు అందజేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజలకు మరింత మెరుగైన సేవల అందింపు, అభివృద్ధి కార్యక్రమాల అమలు వేగవంతం చేయడం వంటి అంశాలపై చర్చించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## ట్రాక్టర్ ట్రైలర్ చోరీ కేసు ఛేదించిన పోలీసులు.. ముగ్గురు నిందితుల అరెస్ట్

అశ్వారావుపేట తెలంగాణ పత్రిక జూన్ 17

అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం గ్రామంలో ఈ నెల 13వ తేదీన నమోదైన ట్రాక్టర్ ట్రైలర్ చోరీ కేసును పోలీసులు ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు మంగళవారం అశ్వారావుపేట సమీపంలోని పాపిడిగూడెం రోడ్ శివారులో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా చోరీకి పాల్పడిన నిందితులను పట్టుకున్నారు. పట్టుబడిన నిందితులు కట్టూరి సుందరబాబు (పి.అంకంపాలెం గ్రామం, జిలుగుమిల్లి మండలం, ఏలూరు జిల్లా), జక్కుల చిన్ని అలియాస్ నాగేశ్వరరావు (నారాయణపురం గ్రామం, అశ్వారావుపేట మండలం), నరదల ప్రసాద్ (నారాయణపురం గ్రామం)గా గుర్తించారు. పోలీసుల విచారణలో నిందితులు తమ విలాసాలకు అలవాటు పడి, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఒంటరిగా పార్క్ చేసి ఉన్న ట్రాక్టర్ల విడిభాగాలు, వ్యవసాయ పరికరాలను చోరీ చేస్తున్నట్లు ఒప్పుకు న్నారు. బత్తుల నాగేశ్వ రరావుకు చెందిన ట్రాక్టర్ ట్రైలర్‌ను చోరీ చేసి సత్తుపల్లిలో విక్రయించి డబ్బులు సంపాదించాలని యోచించినట్లు వెల్లడించారు. అంకంపాలెం గ్రామంలోని ఒక పామాయిల్ తోటలో దాచిపెట్టిన ట్రైలర్‌ను ట్రాక్టర్ సహాయంతో బయటకు తీసి సత్తుపల్లి వైపు తరలిస్తుండగా పోలీసులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు మరో ట్రాక్టర్ ట్రైలర్‌తో పాటు డబుల్ బ్లేడ్ డిస్క్‌ను



కూడా చోరీ చేసినట్లు అంగీకరించారు. నిందితుల వద్ద నుంచి చోరీకి గురైన ట్రాక్టర్ ట్రైలర్‌లు, డబుల్ బ్లేడ్ డిస్క్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను దమ్మపేట న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. చోరీ కేసును వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులను స్థానికులు అభినందించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కోర్టు కఠిన వైఖరి

-ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష ..
-మరో నలుగురికి జరిమానా..
-మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు...
-అశ్వారావుపేట ఎస్ఐ యాయంతి రాజు

తెలంగాణ పత్రిక జూన్ 17 ఖమ్మం

రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణ లక్ష్యంగా పోలీసులు చేపడుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన వ్యక్తులపై దమ్మపేట కోర్టు కఠిన చర్యలు తీసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఆరుగురు వ్యక్తులను అశ్వారావుపేట పోలీసులు దమ్మపేట కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులను విచారించిన దమ్మపేట కోర్టు న్యాయమూర్తి శ్రీమతి భవాని నిందితులపై తీర్పు వెలువరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నేరానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులకు రెండు (02) రోజుల జైలు శిక్ష విధించగా, మరో నలుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున జరిమానా విధించారు. కోర్టు తీర్పుతో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో మరోసారి స్పష్టమైంది. అశ్వారావుపేట ఎస్ఐ యాయంతి రాజు వివరాల ప్రకారం, ఇటీవల అశ్వారావుపేట పరిధిలోని ప్రధాన రహదారులు, కూడళ్లు మరియు రద్దీ ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు బ్రెత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించగా, మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. కోర్టు విచారణ అనంతరం నేర తీవ్రతను పరిగణనలోకి తీసుకుని శిక్షలు విధించింది. ఈ సందర్భంగా అశ్వారావుపేట ఎస్ఐ యాయంతి రాజు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా ప్రతి సంవత్సరం అనేక ప్రమాదాలు చోటుచేసుకుని అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఒక వ్యక్తి నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం కేవలం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాకుండా, ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించే చర్య అని అధికారులు తెలిపారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై జరిమానాలు, జైలు శిక్షలు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు వంటి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకుండా కుటుంబ సభ్యులు లేదా స్నేహితుల సహాయం తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రజా రవాణా లేదా ఇతర ప్రత్యామ్నాయ సదుపాయాలను వినియోగించాలని తెలిపారు. యువత ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భవిష్యత్తులో కూడా అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరింత విస్తృతంగా కొనసాగుతాయని ఎస్ఐ యాయంతి రాజు వెల్లడించారు. చట్టాలను ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షితమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనగామ నియోజకవర్గంలో పల్లెల ప్రగతికి బాటలు

-రూ.91 లక్షలతో 18 ఉపాధి హామీ పనులకు ప్రతిపాదనలు
-ఎమ్మెల్యే పల్లా చొరవతో గ్రామీణాభివృద్ధికి భారీ ప్రణాళిక
-10 విద్యాసంస్థలకు రక్షణ గోడలు..ఎస్సీ కాలనీలు, తండాల్లో సీసీ రోడ్లు..డ్రైనేజీ నిర్మాణాలు
-పల్లెల రూపురేఖలు మార్చే దిశగా ఎమ్మెల్యే పల్లా కృషి

తెలంగాణ పత్రిక జూన్ 17 జనగామ

జనగామ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా రూ.91 లక్షల వ్యయంతో 18 అభివృద్ధి పనుల ప్రతిపాదనలను ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్, డీపీసీ (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)కు సమర్పించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+రా) నిధుల కింద ఈ పనులను చేప ట్టాలని కోరారు. ఈ ప్రతిపాదనల్లో ప్రభుత్వ పాఠశాలలకు రక్షణ గోడల నిర్మాణం, ఎస్సీ కాలనీలు, గిరిజన తండాల్లో అంతర్గత సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ప్రాధాన్యత ఇచ్చారు. మద్దూరు మండలానికి పెద్దపీట: మద్దూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల భద్రత కోసం ఆరు కాంపౌండ్ వాల్ పనులకు రూ.26.50 లక్షల ప్రతిపా దనలు పంపించారు. నర్సాయిపల్లి, రేబర్తి, లద్నూర్, సాలకాపూర్, మద్దూరు, గాగిల్లాపూర్ గ్రామాల్లో ఈ పనులు చేపట్టనున్నారు. నర్సాయిపల్లి (పిట్టలగూడెం): ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం...వ్యయం: రూ. 3.50 లక్షలు రేబర్తి:గ్రాఎ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం..వ్యయం: రూ. 5.00 లక్షలు లద్నూర్: ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం...వ్యయం: రూ. 2.00 లక్షలు సాలకుపూర్: జడ్పీ హెచ్ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం..వ్యయం: రూ. 6.00 లక్షలు మద్దూరు: ప్రభుత్వ జూనియర్ కాలేజీ కాంపౌండ్ వాల్ నిర్మాణం.. వ్యయం: రూ. 5.00 లక్షలు గాగిల్లాపూర్: అప్పర్ ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం..



వ్యయం: రూ. 5.00 లక్షలు చేర్యాలలో నాలుగు పాఠశాలలకు రక్షణ గోడలు: చేర్యాల మండలంలోని నాగపురి, తాడూరు, కమలాయపల్లి, వీర న్నపేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు రక్షణ గోడల నిర్మాణం కోసం రూ.25 లక్షల నిధులు ప్రతిపాదించారు. ఇందులో తాడూరు పాఠశా లకు అత్యధికంగా నిధులు కేటాయించారు. నాగపురి: ఎంపీపీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం..వ్యయం: రూ. 5.00 లక్షలు తాడూరు: జడ్పీహెచ్ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం..వ్యయం: రూ. 10.00 లక్షలు కమలాయపల్లి: ఎంపీపీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం..వ్యయం: రూ. 5.00 లక్షలు వీరన్నపేట: ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం..వ్యయం: రూ. 5.00 లక్షలు కొమురవెల్లిలో ఎస్సీ కాలనీల అభివృద్ధి: కొమురవెల్లి మండలంలోని ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు రూ.20 లక్షల ప్రతిపాదనలు పంపించారు.గౌరా యపల్లి, రామసాగర్, లెనిన్‌నగర్, తపాస్‌పల్లి గ్రామాల్లో ఈ పనులు చేపట్టనున్నారు. గౌరాయపల్లి (ఎస్సీ కాలనీ): చంచల రాధ ఇల్లు నుండి చంచల యాదయ్య ఇల్లు వరకు సీసీ రోడ్డు నిర్మాణం..వ్యయం: రూ. 5.00 లక్షలు రామసాగర్ (ఎస్సీ కాలనీ): తాడూరి మల్లేశం ఇల్లు నుండి తాడూరి బాబు ఇల్లు వరకు సీసీ రోడ్డు నిర్మాణం..వ్యయం: రూ. 5.00 లక్షలు. లెనిన్ నగర్ (ఎస్సీ కాలనీ): దాసరి మహేష్ ఇల్లు నుండి దాసరి నాగేష్ ఇల్లు వరకు సీసీ రోడ్డు నిర్మాణం..వ్యయం: రూ. 5.00 లక్షలు తపాస్ పల్లి (ఎస్సీ కాలనీ): ములుగు యాదం ఇల్లు నుండి ములుగు రామయ్య ఇల్లు వరకు, మరియు ములుగు మల్లయ్య ఇల్లు నుండి ములుగు వజ్రమ్మ ఇల్లు వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం... వ్యయం: రూ. 5.00 లక్షలు ధూళిమిట్ట తండాల్లో సీసీ రోడ్లు: ధూళిమిట్ట మండలంలోని ఆర్ఎన్ తండా, హనుమా తండా, శివాలీ తండా, చర్చి తండాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20 లక్షల నిధులను ప్రతిపాది ంచారు. గిరిజన ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా ఈ పనులు దోహదప డనున్నాయి. దుబ్బ తండా (ఆర్.ఎన్ తండా): జాతోత్ దేవా ఇల్లు నుండి మూడవత్ చోక్లా ఇల్లు వరకు సీసీ రోడ్డు..వ్యయం: రూ. 5.00 లక్షలు హనుమా తండా: జాతోత్ ఉన్ని ఇల్లు నుండి జాతోత్ మోహన్ ఇల్లు వరకు సీసీ రోడ్డు..వ్యయం: రూ. 5.00 లక్షలు బెక్కల్ (శివాలి తండా): ప్రభుత్వ పాఠశాల నుండి లకావత్ శివ ఇల్లు వరకు సీసీ రోడ్డు..వ్యయం: రూ. 5.00 లక్షలు రెడ్డినాయక్ తండా :లావుడ్యా జగన్ ఇల్లు నుండి కౌసల్య ఇల్లు వరకు సీసీ రోడ్డు...వ్యయం: రూ. 5.00 లక్షలు 10 విద్యాసంస్థలకు రక్షణ.. 7 సీసీ రోడ్లు.. డ్రైనేజీ నిర్మాణం: ఎమ్మెల్యే సమర్పించిన ప్రతిపాదనల ద్వారా నియోజకవర్గంలోని 10 ప్రభుత్వ విద్యాసంస్థలకు రక్షణ గోడలు, 7 అంతర్గత సీసీ రోడ్లు, ఒక ప్రధాన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం జరగనుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి చొరవను స్థానిక ప్రజలు, గ్రామ నాయకులు అభినంది స్తున్నారు. ఈ పనులు పూర్తయితే నియోజక వర్గంలోని పల్లెల రూపురేఖలు మారిపోతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143